వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కథలు

26-03-25 tO 01-05-25

Writer 9908482191 - 6301796990

15.ఇద్దరిలోనూ పసవుంది **01-05-25**

-- మా అమరావతి గ్రామం లో మా వీధిలో ఓ పంచాయితీ జరిగినపుడు నన్ను పెద్ద మనిషిని చేసి అక్కడ కూచో పెట్టారు . నేను పేద రాయుడి లాగా అక్కడకూచున్నాను . కూచున్నాను కాబట్టి ఆ పంచాయితీ ఏమిటో వివరంగా చెప్పగలను .

ఒక భార్య భర్త వచ్చారు ." మాకో ఇల్లు కట్టి ఇవ్వమని ఈ తాపీ మేస్త్రికి లక్ష రూపాయలు కట్టు బడి కూలీ కింద అడ్వాన్స్ ఇచ్చాము . అతడు ఇల్లు కట్టి ఇవ్వలేదు సరికదా . మేము అతనికోసం అతని ఇంటికి వెళ్లే సరికల్లా మాయం అవుతున్నాడు . ఇతడ్ని పట్టుకోవటానికి అని అతని ఇంటి వీధి అరుగు మీద వాళ్ళ కుక్కతో పాటు పడుకున్నాము . అట్లాగా అతన్ని మీ ముందుకు తెచ్చాము ' అని వారు అన్నారు .

"నువ్వెందు కసై అట్లా చేశావయ్యా ? అని నేను అడుగగా అతడు. " ఇల్లు కట్టే దానికి ఇసుక ఇటుక మట్టీ మోసే కూలీలు కావాలి కదా ? ఆ కూలీ పనికి ఈ భార్య భర్తలే వచ్చారు . వచ్చి రోజుకు చెరి ఒక ఐదొందల కూలీ తీసుకున్నారు . వీరు కూలీ పనికి వస్తే మా సొంత ఇంటి పనులు మేమే చేసుకుంటున్నాము అన్న శ్రద్ధతో - మామూలు కూలీల కన్నా రెట్టింపు పని చేస్తారని- అప్పుడు నాకేదో ప్రయోజనం కలుగుతింది ? అని ఆశపడి నేను వీరిని కూలీకి పెట్టుకున్నాను . కానీ వీరు రోజుకు నాలుగు తట్టల మట్టి నో , ఇసుకనో , ఇటుకనొ ఎదో ఒకటి మాత్రమే మోసి కూలీ తీసుకున్నాఋు. వాళ్ళ డబ్బు వాళ్ళకే ఇస్తున్నాను కాబట్టి , నా యజమానులు వారే కాబట్టి నేను వారినేమీ అనటానికి కూడా వీలు లేక పోయింది . చివరికి ఇల్లు కట్టేందుకు కావాల్సిన సామాను స్థలం వద్ద జామపడక - కనపడకా - డబ్బు ఏమీ మిగలకా నేను మాయం అయ్యేను " అన్నాడు .

"అవునండీ . మా ఇద్దరికీ కలిపి రోజుకు 1000 కూలీగా గా రెండు నెలల పాటు 60000 వేలు ఇచ్చాడు అన్నది నిజమేను . కానీ అప్పుడు వున్నట్లుండి మమ్మల్ని కూలీ పని లోంచి తీసి వేసాడు . కానీ ఇంకో 40000 మిగిలి వున్నవిగా ? పైగా మా పని దండుగ అయ్యింది కదా ? ఆ దండగ కింద అని దానికి అదనంగా ఇంకో ఫది వేలు కలిపి 50 వేలు డబ్బులు మాకు వెనక్కి ఇస్తే -- మేము వేరే మేస్త్రిని పిలిచి ఇల్లు కట్టించుకుంటాము ." అని ఆ దంపతులు అన్నారు .

" ? ఇందుకు నువ్వేమంటావయ్యా "అని నేను ఆ మేస్త్రిని అడిగాను . అందుకు అతడు "అదీ నిజమేనండి. " నేను ఇల్లు కట్టటానికి వచ్చి ఇవాళ "ఒక వేయి ఇటుక "- "ఒక కుప్ప ఇసుక " పని దెగ్గరికి చేర వేయండి అని చెప్పి పోయే వాడిని . వచ్చి చూస్తే ఏ పనీ జరిగేది కాదు . ఏదిఏమైనా నేను వారికి పని పురమాయించాను కాబట్టి వాళ్ళ కూలీ వాళ్లకు ఇచ్చి వేసాను "

" భలే మంచి పని చేసినావు లే గానీ - మరి ఆ 40000 వేల సంగతేమో చెప్పు " అని నేను పెద్దమనిషి హోదాలో దబాయించాను .

అతడు భుజం మీద తువ్వాలును దులిపి - మెడ చుట్టూ వేసుకొని " అక్కడికే వస్తూ వున్నాను సరూ . నేను వారికి పని చెప్పాను కాబట్టి కూలీ డబ్బులు ఇచ్చాను . అంటే నేను కూడా ఈ రెండు నెలల పాటు వారి ఇల్లు కట్టటానికి అని పనిలోకి వచ్చినట్లే కదా ? నా మేస్త్రీ కూలీ రోజుకు 800 రూపాయలు . అట్లాగా నాకు రావాల్సిన కూలీ 48000 లు పోనూ ఈ మొగుడూ పెళ్ళాలు ఏ నాకు ఇంకా ఎనిమిది వేలు బాకీ వున్నారు .- అది నాకు ఇప్పించండి " అని డిమాండ్ చేసాడు .

ఇద్దరిలోనూ పస ఉండగా ? ఇక నేనే మందును ఈశ్వరా ?

పంచాయతీలలో - కరువు పనులు - ఉపాధి హామీ పనులు - బియ్యపు పనులు అని ఏవేవో ఉంటవి. వాటి లోని వివాదాలు తేలటమే కష్టమైన ఈ రోజులలోఈ కక్కుర్తి పనులకు తీర్పు చెప్పటం అంత తేలిక ఏమీ కాదు .ఈ విషయమై సుప్రీం కోర్టు వరకూ పోయినా పోవవచ్చు . వారి పనిపై ,నే చేసిన పనిపై , నా ఈ కథ పై - ఇందుపై - అందుపై- సందుపై గొందిపై మీ అభిప్రాయం ఏమిటో ?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కథ .

14.పై ఫోటో వెనుక

గుంటూరు నుండి అమరావతి అమరేశ్వర స్వామీ గుడి వద్దకు వెళ్లే దారిలో - 14 మయిలు . లేమల్లె - నరకుళ్ల పాడుఅనే ఊర్లు తగులుతవి .ఇంకా అనేక ఊళ్ళు ఉండవచ్చును కానీ ఈ మూడే మనకు ముఖ్యము .మా అమ్మ పేరు సావిత్రి. ఆమెపుట్టినిల్లు మల్లాయపాలెం అనే గ్రామము . మా నాన్న గారి పేరు లక్ష్మీ నరసింహయ్య గారు . వారికి మొదటి భార్య గతించటం తో -మా తల్లిని రెండో వివాహము చేసుకున్నారు . నేను రెండో భార్యకు మొదటి మోగా పిల్ల వాడిని . అందువల్ల నన్ను ఎంతో అపురూపంగా పెంచారు. అప్పటికి మా నాన్న గారు రెండు రైస్ మిల్లులకు ఓనర్ . సంపన్నుడు .అందువల్ల నాకు జరగని అచ్చట్లు ముచ్చట్లు లేవు .

మా అమరావతి పక్కనే ధరణికోట అనే గ్రామము వున్నది . అందులో కొండూరి అన్నపూర్ణమ్మ గారని మా పెద్దమ్మ ఉండేది . ఆమెకూడా సంపన్ను రాలే.పిల్లలు లేరు ఆమె ప్రోద్బలము మరియూ చొరవలతోనే మా తల్లీ తండ్రుల వివాహం జరిగింది . నేను పుట్టినందువలన - తాను చేసిన వివాహము ఫలప్రదమైనదని ఆమె ఆనందించింది . చెల్లెలు బిడ్డను గాబట్టి ప్రేమగా చూసుకున్నది . ఆమె ప్రేమ మురిపెం కొద్దీ ఆమె ఒకనాడు 'గుంటూరు వెళ్లి పిల్లవాడికి ఫోటోలు తీయిద్దాము " అనే ప్రేరణ పెట్టింది . ఆ రోజుల్లో గుంటూరుకు 35 పైసల చార్జీ .మా పెద్దమ్మా మా అమ్మా నన్ను ఎత్తుకొని గుంటూరు లో వున్న ఆమె తమ్ముడు ఐన విశ్వనాధం గారు అనే అయన ఇంటికి తీసుకెళ్లారు . విశ్వనాధం గారికి ఇద్దరు ఆడపిల్లలు . వారు నన్ను ఎంతో గారాము చేసి
నాకు తలదువ్వి చొక్కా వేసి లాగు తొడగా పోయారు . లాగు వద్దు అని నేను ఏడ్చానుట . సరే ఫోటో స్టూడియో కి పోయి అక్కడ చూసుకుందాము అని అనుకున్న మా వారు గుంటూరు లో అప్పటికి ఫేమస్ ఫోటో స్టూడియో అయిన " నెప్ట్యూన్ " ఫోటో స్టూడియో కి పట్టుకు పోయారు .
ఈ స్టూడియో ఆరోజుల్లో - గుంటూరు తెనాలి ప్రాంతాల నుండి మద్రాసుకు ప్రయాణం కట్టి సినిమాలలో చేరాలి అనుకున్న వారందరూ ముందుగా ఇక్కడే ఫోటోలు దిగే వారు .
ఎన్ని చేసినా కానీ నేను లాగు వేసుకోక పోవటంతో -చివరికి ఎదుటి వారే లొంగి " చొక్కా మోకాళ్ళ దాకా వున్నది - ఫర్వాలేదు , పైగా మొగపిల్లవాడు " అని నిర్ణయం చేసి నాకు ఫోటో తీయించారు .
ఇదే కాక చెక్క గుర్రం మీద బంగారపు గడియారం పెట్టుకుని కూచున్న ఫోటో కూడా ఒకటి తీయించారు .
మా అమ్మకు అక్కలు ముగ్గురు . పుసు లూరు లో ఒకామె , బాపట్లలో ఒకామె , పెనుమాకలో ఒకామె వుండే వారు .
నా ఫోటోలు వీరి అందరి ఇళ్లకూ చేరాయి . నాకు పాతిక ముప్పై వచ్చేవరకూ
ఈ ఫోటోలు అందరి ఇండ్లలోనూ గోడలకు ఉండేవి . మా ధరణి కోట అమ్మ గతించి పోయేంత వరకూనూ ,మా పెనుమాక అమ్మ చెంచమ్మ గారు గతించి పోయేంత వరకూనూ - ఆమె ఇంటి గోడల మీద నా ఈ ఫోటోలు రెండూ ఉండేవి . ఈ ఫోటో గురించి ఆమె చెప్పిన కబుర్ల వల్లనే
నేను ఈ ఫోటో సంగతులు మీకు చెప్పగలిగాను .
మా ఇంటి గోడల మీద వున్న నా ఫోటోలను- నా భార్య ఉమా దేవి చూసి - ఎప్పుడో ఎందుకో సేకరించి మా ఫోటో ఆల్బమ్ లో దాచి పెట్టింది .ఈ ఫోటోలు చెంచమ్మ గారి ఇంటి గోడల మీదన వుండటము మా పిల్లలు కూడా స్పష్టంగా ఎరుగుదురు .
నిన్న ఎదో కారణమున మా అబ్బాయి మా మనుమడు ఐన ఉమా నిఖిల్ నందన్ యొక్క ఆటా పాటల యొక్క వీడియో చూపాడు . "పిల్లవాడు అచ్చం నాలాగే వున్నాడు అని నేను అనగా

అవును పెనుమాక నాయనమ్మ ఇంటి గోడల మీద నీ ఫోటో ఉండేదే ? అచ్చు అట్లాగే వున్నాడు అని పోల్చి చెప్పాడు . నేను సంతోషించి - నా భార్య కూర్చిన ఆల్బం లు తెరిచి అందులోనుండి ఈ ఫోటోలు బయట పెట్టాను .
నా మనుమడు అని కాక - ఆ పిల్ల వాడిని చూసిన ప్రతి సారీ - మా పెనుమాక ఆమ్మ పుచ్చా చెంచమ్మ గారి ఇంటి గోడల మీద వున్న నా ఫోటో నా కళ్ళలో ఫ్లాష్ అయింది . అందువల్ల నమనుమడు ఉమా నిఖిల్ నందన్ అచ్చు నా వాలే వున్నాడని నాకు నూరు శాతం నమ్మకం కుదిరింది . కుదిరి "రామ కృష్ణ వంటి మనిషి తరం తరువాతి తరం వరకూ కొనసాగుతూనే ఉండవలసింది అని దేముని నిర్ణయము అయింది కాబోలు అని ఆనందించాను . నా రూపమే కాక నా మనస్సు నా బుద్ధి , నా ఆలోచన సరళి వంటి వి కూడా వీరు ప్రదర్శిస్తే నేను అమరుడుని కూడా అయినట్లే .

14. పై ఫోటో వెనుక

గుంటూరు నుండి అమరావతి అమరేశ్వర స్వామీ గుడి వద్దకు వెళ్లే దారిలో - 14 మయిలు . లేమల్లె - నరకుళ్ల పాడుఅనే ఊర్లు తగులుతవి .ఇంకా అనేక ఊళ్ళు ఉండవచ్చును కానీ ఈ

మూడే మనకు ముఖ్యము .మా అమ్మ పేరు సావిత్రి. ఆమెపుట్టినిల్లు మల్లాయపాలెం అనే గ్రామము . మా నాన్న గారి పేరు లక్ష్మీ నరసింహయ్య గారు . వారికీ మొదటి భార్య గతించటం తో -మా తల్లిని రెండో వివాహము చేసుకున్నారు . నేను రెండో భార్యకు మొదటి మోగా పిల్ల వాడిని . అందువల్ల నన్ను ఎంతో అపురూపంగా పెంచారు. అప్పటికి మా నాన్న గారు రెండు రైస్ మిల్లులకు ఓనర్ . సంపన్నుడు .అందువల్ల నాకు జరగని అచ్చట్లు ముచ్చట్లు లేవు .

మా అమరావతి పక్కనే ధరణికోట అనే గ్రామము వున్నది . అందులో కొండూరి అన్నపూర్ణమ్మ గారని మా పెద్దమ్మ ఉండేది . ఆమెకూడా సంపన్నురాలే.పిల్లలు లేరు ఆమె ప్రోద్బలము మరియూ చొరవలతోనే మా తల్లీ తండ్రుల వివాహం జరిగింది . నేను పుట్టినందువలన - తాను చేసిన వివాహము ఫలప్రదమైనదని ఆమె ఆనందించింది . చెల్లెలు బిడ్డను గాబట్టి ప్రేమగా చూసుకున్నది . ఆమె ప్రేమ మురిపెం కొద్దీ ఆమె ఒకనాడు 'గుంటూరు వెళ్లి పిల్లవాడికి ఫోటోలు తీయిద్దాము " అనే ప్రేరణ పెట్టింది . ఆ రోజుల్లో గుంటూరుకు 35 పైసల చార్జీ .మా పెద్దమ్మా మా అమ్మా నన్ను ఎత్తుకొని గుంటూరు లో వున్న ఆమె తమ్ముడు ఐన విశ్వనాధం గారు అనే అయన ఇంటికి తీసుకెళ్లారు . విశ్వనాధం గారికి ఇద్దరు ఆడపిల్లలు . వారు నన్ను ఎంతో గారము చేసి
నాకు తలదువ్వి చొక్కా వేసి లాగు తొడగా పోయారు . లాగు వద్దు అని నేను ఏడ్చానుట . సరే ఫోటో స్టూడియో కి పోయి అక్కడ చూసుకుందాము అని అనుకున్న మా వారు గుంటూరు లో అప్పటికి ఫేమస్ ఫోటో స్టూడియో అయిన " నెప్ట్యూన్ " ఫోటో స్టూడియో కి పట్టుకు పోయారు .
ఈ స్టూడియో ఆరోజుల్లో - గుంటూరు తెనాలి ప్రాంతాల నుండి మద్రాసుకు ప్రయాణం కట్టి సినిమాలలో చేరాలి అనుకున్న వారందరూ ముందుగా ఇక్కడే ఫోటోలు దిగే వారు .
ఎన్ని చేసినా కానీ నేను లాగు వేసుకోక పోవటంతో -చివరికి ఎదుటి వారే లొంగి " చొక్కా మోకాళ్ళ దాకా వున్నది - ఫర్వాలేదు , పైగా మొగపిల్లవాడు " అని నిర్ణయం చేసి నాకు ఫోటో తీయించారు .
ఇదే కాక చెక్క గుర్రం మీద బంగారపు గడియారం పెట్టుకుని కూచున్న ఫోటో కూడా ఒకటి తీయించారు .
మా అమ్మకు అక్కలు ముగ్గురు . పుసు లూరు లో ఒకామె , బాపట్లలో ఒకామె , పెనుమాకలో ఒకామె వుండే వారు . నా ఫోటోలు వీరి అందరి ఇళ్లకూ చేరాయి . నాకు పాతిక ముప్పై వచ్చేవరకూ
ఈ ఫోటోలు అందరి ఇండ్లలోనూ గోడలకు ఉండేవి . మా ధరణి కోట అమ్మ గతించి పోయేంత వరకూనూ ,మా పెనుమాక అమ్మ చెంచమ్మ గారు గతించి పోయేంత వరకూనూ - ఆమె ఇంటి గోడల మీద నా ఈ ఫోటోలు రెండూ ఉండేవి . ఈ ఫోటో గురించి ఆమె చెప్పిన కబుర్ల వల్లనే నేను ఈ ఫోటో సంగతులు మీకు చెప్పగలిగాను .

మా ఇంటి గోడల మీద వున్న నా ఫోటోలను- నా భార్య ఉమా దేవి చూసి - ఎప్పుడో ఎందుకో సేకరించి మా ఫోటో ఆల్బమ్ లో దాచి పెట్టింది .ఈ ఫోటోలు చెంచమ్మ గారి ఇంటి గోడల మీదన వుండటము మా పిల్లలు కూడా స్పష్టంగా ఎరుగుదురు .
నిన్న ఎదో కారణమున మా అబ్బాయి మా మనుమడు ఐన ఉమా నిఖిల్ నందన్ యొక్క ఆటా పాటల యొక్క వీడియో చూపాడు . "పిల్లవాడు అచ్చం నాలాగే వున్నాడు అని నేను అనగా
అవును పెనుమాక నాయనమ్మ ఇంటి గోడల మీద నీ ఫోటో ఉండేదే ? అచ్చు అట్లాగే వున్నాడు అని పోల్చి చెప్పాడు . నేను సంతోషించి - నా భార్య కూర్చిన ఆల్బం లు తెరిచి అందులోనుండి ఈ ఫోటోలు బయట పెట్టాను .
నా మనుమడు అని కాక - ఆ పిల్ల వాడిని చూసిన ప్రతి సారీ - మా పెనుమాక అమ్మ పుచ్ఛా చెంచమ్మ   గారి ఇంటి గోడల మీద వున్న నా ఫోటో నా కళ్ళలో ఫ్లాష్ అయింది . అందువల్ల నమనుమడు ఉమా నిఖిల్ నందన్ అచ్చు నా వాలే వున్నాడని నాకు నూరు శాతం నమ్మకం కుదిరింది . కుదిరి "రామ కృష్ణ వంటి మనిషి తరం తరువాతి తరం వరకూ కొనసాగుతూనే ఉండవలసింది అని దేముని నిర్ణయము అయింది కాబోలు అని ఆనందించాను . నా రూపమే కాక నా మనస్సు నా బుద్ధి , నా ఆలోచన సరళి వంటి వి కూడా వీరు ప్రదర్శిస్తే నేను అమరుడుని కూడా అయినట్లే .

13.మా వంట పంతులు గారు .   **29-04-25**

మా ఇంట్లో అదేదో వ్రతమో పూజనో - మీరు ఏదంటే అది పూర్తి అయ్యింది.

" అమ్మా ,పుట్టింటి వారూ -మీరు ముందుగా వచ్చి దంపతులకు నూతన వస్త్రాలు బహూకరణ చెయ్యాలె . ఆతర్వాత అందరూనూ " అన్నాడు పంతులు గారు .

ఆ మరు క్షణంలో - నల భీములకు సాటిరాగలడు - అని వర్ణింప దగ్గ మా వంటపంతులు   "లింగా పురం రంగారావు" గారు - మా దంపతుల వెనక్కి వచ్చి నుంచున్నాడు . మైకును అందుకున్నట్లు గాలిని పిడికిలితో అందుకుని, మూతి ముందుకు పెట్టుకొని " అమ్మా ఆమె పుట్టింటి వారూ - అమ్మా ఆమె మెట్టింటి వారూ అతిధులూ అందరూ నా మాటలు చిత్తగించాలే . పులిహోర, పాయసం , వంకాయ కూర , దొండకాయ ఫ్రై గోంగూర పచ్చడి , సాంబారు , రసం, మజ్జిగ పులుసూ అంటూ ఎన్నో చేసాను   . చేసినవన్నీ గంగాళలోకి ఎత్తి డైనింగ్ ఏరియాలో రెడీ గా పెట్టి నాను . ఆ వంటకాల్లో పట్టే ఉప్పూ -కారము - పసుపు - పంచదార -బెల్లము - నెయ్యి - కొతిమెర్స్ - కరేపాకు వంటివి ఎంతనో అంచనా వేసుకొని అందులో సగము తీసి ఇప్పటికే వంటకాలలో వేసినాను .మిగిలిన మరో సగాన్ని ఒక బౌల్ లో పోసి ఆ వంటకాల పక్కననే పెట్టినాను .ఈ మిగతా సగము ఆ వంటల్లో పడుతుందో లేదో మీరు నిర్ణయము చేయాలి .కాబట్టి ముందుగా పుట్టింటి వారూ ఆ వంటకాల వద్దకు వెళ్లి " ఆ బౌల్ లో వున్నా వుప్పో కారమో పంచదారో ఏదైతే అది , ఆ వంటకాలకు ఎక్కువ అవుతుంది అనుకుంటే, ఓ టేబుల్ స్పూన్ తో   వాటి ని తీసి పక్క నే ఉన్న రొండో బౌల్ లో వేయవాలే   . మొదటి బౌల్ లో వున్నా వుప్పో కారమో పంచదారో వంటకాలకు తక్కువ అవుతుంది అనుకున్న వారూ కూడా ఓ చెంచా తీసుకొని రొండో బౌల్ లోని ఉప్పూ కారాలను   తిరిగి మొదటి బౌల్ లో వేయవచ్చు . ముందుగా పుట్టింటి వారూ ఆ తరువాత మెట్టింటి వారూ ఆ తరువాత అతిధి మహిళలు ఈ పని చేయాల్సిందిగా కోరు తున్నాను " అన్నాడు .

మా వంట పంతులు మూలకంగా అక్కడ వున్నా ఆడవారిలో ఎదో సంచలనం వచ్చింది .ఏదన్నా పెళ్లి లో వధూ వరులు తలంబ్రాలు పోసుకుంటూ ఉంటే -ఆడవారు ఎదో ఎదో ఫీల్ అవుతారు చూడండీ . అలాంటి ఫీలింగ్ ఆడవారి అందరికీ   వచ్చింది .

ఇహ ఆ వంటలు తినే టపుడు " నేను ఆ చెంచా ఉప్పూ తగ్గించ బట్టి ఈ పప్పు ఇంత కమ్మగా వున్నది - అనీ " నేను ఒక చెంచా మసాలా కారం పెంచబట్టి ఈ మసాలా వంకాయ కూర ఇంత కమ్మగా వున్నది - అనీ " నేను రెండు చెంచాల బెల్లము పొడి పెంచ బట్టి ఈ పూర్ణాలు ఇంత కమ్మగా రుచిస్తున్నవి- అనీ , నేను ఆ ఉప్పూ కారాలను సాంబారు పొడిని అలాగే ఉంచి మిరియాల పొడిని పెంచ బట్టే ఈ సాంబారు- గానీ ఈ పులుసు గానీ ఇంత రుచిగా వచ్చింది " అని పుట్టింటి వారు చెప్పుకున్నారు .

" నేను ఓ మూడు చెంచాల ఉప్పును పెంచ బట్టీ ఈ పప్పు ఇంత కమ్మగా వున్నది -. అనీ " నేను ఒక చెంచా మసాలా కారం తగ్గించి - రెండు చెంచాల మామూలు కారం కలప బట్టి ఈ మసాలా వంకాయ కూర ఇంత కమ్మగా వున్నది - అనీ " నేను ఆ నాలుగు చెంచాల బెల్లము పొడి తీయ బట్టి ఈ పూర్ణాలు ఇంత కమ్మగా నూ - షుగర్ ఫ్రెండ్లీ గా రుచిస్తున్నవి అనీ , నేను ఆ ఉప్పూ కారాలను సాంబారు పొడిని ఎప్పటిలా అలాగే వుంచి గుప్పెడు కొత్తిమీర వేయ బట్టే ఈ సాంబారు ఐ - ఈ పులుసు కి ఇంత రుచి వచ్చింది " అనీ మెట్టింటి వారూ అన్నారు .

మా వంట పంతులు వల్ల మా ఇంటి విందు ఎంతో వెరైటీగా లైవ్లీ గా జరిగింది కాబట్టి ఆయనకు మా ధన్య వాదాలు తెలిపి పట్టు పంచెలు పెట్టినాము .

మా ఇంట్లో ఇట్లా జరిగినాక- ఇదివూరు అంతటా పాకి - ప్రతి ఇంటి వారూ తమ వంట పంతులచే ఈ ఉప్పూ కారాల కాంబినేషన్ మార్పించే కార్యక్రమం ఒకటి తమ ఇళ్లలో కూడా జరిపించుకొని అమితానందాన్ని పొంది ఆస్వాదించారని మాకు కబుర్లు అందినవి . అసలు దీనికోసమే ఫంషన్ లు క్రియేట్ చేసుకున్న వారు కూడా వున్నారు అని విన్నాము .

అమ్మా పుట్టింటి వారూ, అయ్యా మెట్టినింటి వారూ దీనికి మీరేమంటారు ? మీరు మా వంట పంతులును మెచ్చుకుంటారా ? లేదా ?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

12.దరిద్రపు సంతోషం 27 -04 -25

ఒక సెలెబ్రిటీ అయన మామూలు జనం మధ్య మామూలుగా తిరుగుతూ -- "సాధారణ జనం నన్ను గుర్తు పట్టి -- అయన మన మధ్యకు రావాల్సిన వాడు కాదురా . ఎంతో పై స్థాయి వాడు "
అని అనుకోవాలని - కోరుకుంటాడు .అలాజరిగినపుడు ఎంతో సంతోషిస్తాడు . ఇదొక దరిద్రపు సంతోషం .

అట్లాగే దరిద్రం పట్టిన వాడిలాగా తిరిగే వాడు , ఒకటుంటాడు . కానీ నిజానికి ఆయన కోటీశ్వరుడు . "నేను వారి కంటికి కనిపించే దరిద్రానికన్నా వేయి రెట్లు కోటీశ్వరుడుని అని తెలుసుకొన్నపుడు వారు డంగై పోవాలి. అది చూసి నేను సంతోషించాలి "అన్నది అయన కోరిక .ఇదొక దరిద్రపు సంతోషం .
'

ఈయన మనకు కనపడి నట్లు , మనకు అనిపించినట్లూ కాదు . ఈయన ఎదో స్పెషల్ " అని లోకులు గ్రహించి డంగై పోవాలి .అది చూసి నేను సంతోషించాలి" అని మరి కొందరికి లోపల ఓ కోరిక ఉంటుంది . ఇదొక దరిద్రపు సంతోషం

" నేను మీరు అనుకున్నంత దరిద్రుడిని కాదు " అని ప్రజలతో గ్రహింప చేసి వారికి డంగులు తినిపించి, సంతోషించాలన్నది నా కోరిక . అందుకని నేను దరిద్రం వేషం లో తిరుగుతాను. అంటే జుట్టుకు నూనె రాయను . సబ్బేసి మొఖం కడుక్కోను . పాత బట్టలు గుండీలు లేని చొక్కాయిలు వేస్తాను .కానీ నేను దరిద్రుడిని కాను అని ఎప్పుడు పడితే అప్పుడు చెప్పటానికి వీలుగా -- ఫాంటులోని ఈ జేబునిండా వున్నా నోట్ల కట్టలు - తీసి ఆ జేబులోకి మార్చుకుంటాను . నా మురికి పట్టిన హ్యాండు కర్చీఫ్ లోనుండి బంగారపు రిస్ట్ వాచ్ ని - రవ్వల ఉంగరాన్ని తీసి చేతికి పెట్టుకుంటాను . ఇదీ నా దరిద్రపు సంతోషం .

నెలకు లక్ష రూపాయలు జీతం గలాయనకు - తూట్లు పడిన ఫది రూపాయల నోటు ఇవ్వండి . దాన్ని అయన తీసుకోడు . కారణం అయన కు ధైర్యం లేక పోవటమే . లక్ష రూపాయల జీతం గల ఆయనకు లేని ధైర్యం నాకుు వున్నది అని చెప్పటానికి అని - బొక్కలు పడ్డది - సగం చినిగినది - పసుపూ కుంకాలు పూసుకున్నది -ఒక మూల ముక్క మిస్ అయినది-- అయినా ఓ ఫది రూపాయల నోటుని ఒకరి నుండి తీసుకున్నాను .అది చెల్లదు అంటే తీయటానికి వీలుగా 500 రూపాయల నోట్ల కట్టను దెగ్గర ఉంచుకున్నాను .ఆ నోట్ల మధ్యలో ఓ 20 రూపాయల నోటు వుంచాను . ఇప్పుడు ఎవరైనా సరే నా దరిద్రాల ఫది రూపాయల నోటును కాదన్నారు అనుకోండి - అప్పుడు నేను 20 నోటును బయటికి తీస్తాను . ఇదంతా చూసే వారు నేను కంటికి కనపడుతున్నంత దరిద్రుడిని కాదని తెలుసుకుంటారు .డంగై పోతారు .నేను సంతోషిస్తాను.

ఐదు రూపాయలకే భోజనం పెట్టే ఓ క్యాంటినూకి వెళ్లి -- దారిద్యాన్ని వెదజల్లే ఆ ఫది రూపాయలు ఇచ్చాను . ఆ కౌంటర్ లో వున్నవాడు దాన్ని కాదనాలనీ - అప్పుడు 500 నోట్ల కట్టలు బయటికి తీసి వాటి మధ్యలో నేను కావాలని దాచిన ఇరవై రూపాయల నోటుని బయటకు తీయాలని - అది క్యూలో ని వారందరూ నన్ను చూసి " వీడు మనలాంటి దరిద్రుడు కాదు " అనుకోవాలని నాకోరిక .

కౌంటర్లో వున్నవాడు నా దరిద్రపు ఫది రూపాయల నోటుని వెనక్కు తోసాడు . కానీ అతని పక్కనే అతని పై సూపర్ వైజర్ వున్నాడు . వాడు ఆ నోటు వెనక్కి లాక్కొని ' మనం ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నామని అసలు సిసలు నిజమైన దరిద్రుడే ఇక్కడికి వచ్చాడు . ఈ నోటుని చూసి మనం నిజమైన దరిద్రులకె సేవ చేస్తున్నామని మన పై వాళ్లకు విశ్వాసం పెరిగి - ఎంతో సంతో శిస్తారు . ఆ నోటు తీసుకో " అన్నాడు . అంటే వాళ్లకూ దరిద్రపు

సంతోషం కావాలి అనే కదా ?చివరికి నేను వారి దరిద్రపు సంతోషాన్ని అయినాను అని కూడా కదా ?
మనము గుడులకు గోపురాలకు పెడతాము . అందరూ దేముని కోసం కాక , అందులోని కొందరు దరిద్రపు సంతోషం కోసం అంటే తమ కంటికి నచ్చిన దరిద్రం ప్రదర్శించే వాడికి ఎదో ఇంత ఇచ్చి సంతోషించటానికి అనే పోతారు . ఇదొక దరిద్రపు సంతోషము .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ

దరిద్రపు సంతోషం 27 -04 -25

ఒక సెలెబ్రిటీ అయన మామూలు జనం మధ్య మామూలుగా తిరుగుతూ -- "సాధారణ జనం నన్ను గుర్తు పట్టి -- అయన మన మధ్యకు రావాల్సిన వాడు కాదురా . ఎంతో పై స్థాయి వాడు "
అని అనుకోవాలని - కోరుకుంటాడు .అలాజరిగినపుడు ఎంతో సంతోషిస్తాడు . ఇదొక దరిద్రపు సంతోషం .
అట్లాగే దరిద్రం పట్టిన వాడిలాగా తిరిగే వాడు , ఒకటుంటాడు . కానీ నిజానికి ఆయన కోటీశ్వరుడు . "నేను వారి కంటికి కనిపించే దరిద్రానికన్నా వేయి రెట్లు కోటీశ్వరుడుని అని తెలుసుకొన్నపుడు వారు డంగై పోవాలి. అది చూసి నేను సంతోషించాలి "అన్నది అయన కోరిక .ఇదొక దరిద్రపు సంతోషం .
'ఈయన మనకు కనపడి నట్లు , మనకు అనిపించినట్లూ కాదు . ఈయన ఎదో స్పెషల్ " అని లోకులు గ్రహించి డంగై పోవాలి .అది చూసి నేను సంతోషించాలి" అని మరి కొందరికి లోపల ఓ కోరిక ఉంటుంది . ఇదొక దరిద్రపు సంతోషం
" నేను మీరు అనుకున్నంత దరిద్రుడిని కాదు " అని ప్రజలతో గ్రహింప చేసి వారికి డంగులు తినిపించి, సంతోషించాలన్నది నా కోరిక . అందుకని నేను దరిద్రం వేషం లో తిరుగుతాను. అంటే జుట్టుకు నూనె రాయను . సబ్బేసి మొఖం కడుక్కోను . పాత బట్టలు గుండీలు లేని చొక్కాయిలు వేస్తాను .కానీ నేను దరిద్రుడిని కాను అని ఎప్పుడు పడితే అప్పుడు చెప్పటానికి వీలుగా -- ఫాంటులోని ఈ జేబునిండా వున్నా నోట్ల కట్టలు - తీసి ఆ జేబులోకి మార్చుకుంటాను . నా మురికి పట్టిన హ్యాండు కర్చీఫ్ లోనుండి బంగారపు రిస్ట్ వాచ్ ని - రవ్వల ఉంగరాన్ని తీసి చేతికి పెట్టుకుంటాను . ఇదీ నా దరిద్రపు సంతోషం .

నెలకు లక్ష రూపాయలు జీతం గలాయనకు - తూట్లు పడిన ఫది రూపాయల నోటు ఇవ్వండి . దాన్ని అయన తీసుకోడు . కారణం అయన కు ధైర్యం లేక పోవటమే . లక్ష రూపాయల జీతం గల ఆయనకు ధైర్యం నాకుఁ వున్నది అని చెప్పటానికి అని - బొక్కలు పడ్డది - సగం చినిగినది - పసుపూ కుంకాలు పూసుకున్నది -ఒక మూల ముక్క మిస్ అయినది అయినా ఓ ఫది రూపాయల నోటుని ఒకరి నుండి తీసుకున్నాను .అది చెల్లదు అంటే తీయటానికి

వీలుగా 500 రూపాయల నోట్ల కట్టను దెగ్గర ఉంచుకున్నాను .ఆ నోట్ల మధ్యలో ఓ 20 రూపాయల నోటు వుంచాను . ఇప్పుడు ఎవరైనా సరే నా దరిద్రాల ఫది రూపాయల నోటును కాదన్నారు అనుకోండి - అప్పుడు నేను 20 నోటును బయటికి తీస్తాను . ఇదంతా చూసే వారు నేను కంటికి కనపడుతున్నంత దరిద్రుడిని కాదని తెలుసుకుంటారు .డంగై పోతారు .

ఐదు రూపాయలకే భోజనం పెట్టే ఓ క్యాంటినూకి వెళ్లి -- దారిద్యాన్ని వెదజల్లే ఆ ఫది రూపాయలు ఇచ్చాను . ఆ కౌంటర్ లో వున్నవాడు దాన్ని కాదనాలనీ - అప్పుడు 500 నోట్ల కట్టలు బయటికి తీసి వాటి మధ్యలో నేను కావాలని దాచిన ఇరవై రూపాయల నోటుని బయటకు తీయాలని - అది క్యూలో ని వారందరూ నన్ను చూసి " వీడు మనలాంటి దరిద్రుడు కాదు " అనుకోవాలని నాకోరిక .

కౌంటర్లో వున్నవాడు నా దరిద్రపు ఫది రూపాయల నోటుని వెనక్కు తోసాడు . కానీ అతని పక్కనే
అతని పై సూపర్ వైజర్ వున్నాడు . వాడు ఆ నోటు వెనక్కి లాక్కొని ' మనం ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నామని అసలు సిసలు నిజమైన దరిద్రుడే ఇక్కడికి వచ్చాడు . ఈ నోటుని చూసి మనం నిజమైన దరిద్రులకె సేవ చేస్తున్నామని మన పై వాళ్లకు విశ్వాసం పెరిగి - ఎంతో సంతో శిస్తారు . ఆ నోటు తీసుకో " అన్నాడు . అంటే వాళ్లకూ దరిద్రపు సంతోషం కావాలి అనే కదా ?. చివరికి నేను వారి దరిద్రపు సంతోషాన్ని అయినాను అని కూడా కదా ?

మనము గుడులకు గోపురాలకు వెడతాము . అందరూ దేముని కోసం కాక , అందులోని కొందరు దరిద్రపు సంతోషం కోసం అంటే తమ కంటికి నచ్చిన దరిద్రం ఉన్నవాడికి ఎదో ఇంత ఇచ్చి సంతోషించటానికి అనే పోతారు . ఇదొక దరిద్రపు సంతోషము .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ

11.లేటు వయస్సులో ఘాటు ప్రేమ 25-04-25

ఎవరన్నా నన్ను కెలికి - మీ కిష్టమైన కొటేషన్ఏదన్నా చెప్పండి అని అడిగితే " పప్పు రుబ్బటంలో మీకు వున్న శక్తీ యుక్తి ఆశక్తి కి తగ్గట్లు ఆ పిల్ల మిమ్మల్ని ప్రేమిస్తుంది " అనే పోరంకి కొటేషన్ చెపుతాను .

మా వూరు మహా చిన్న ఊరు .అందులో రొండే రొండు పాక హోటల్స్ మాత్రమే పడుతవి .ఆ రొండిట్లో- ఒకటి అనుసూయ హోటల్ . మరొకటి రాధా రాణి హోటల్ . అనూ హోటల్ - రాధ హోటల్ .

అనుసూయ నవయవ్వనం లో వున్నపుడు - వాళ్ళ హోటల్ కోసం అని పప్పు రుబ్బి తీసుకో పోవటానికి అని మా ఇంటిపెరటిలో వున్న పెద్ద రోలు దెగ్గరికి వచ్చేది. నేను " పప్పు రుబ్బటంలో మీకువున్న శక్తీ యుక్తి ఆశక్తి కి అనుగుణంగా ఆ పిల్ల మిమ్మల్ని ప్రేమిస్తుంది " అనే పోరంకి కొటేషన్ ప్రకారం అనుసూయకు పప్పు రుబ్బి ఇచ్చి ఆమె ప్రేమను గెలుచుకున్నాను .ఆ సినిమాలో ఎన్టీఆర్ సావిత్రిని గెలుచుకున్నట్లే గెలుచుకున్నాను . కానీ విధి ఆడిన వింత నాటకం వల్లవేరొకరిని పెండ్లి చేసుకున్నాను .
నేను రిటైర్ అవటం - ఆమె గతించటం జరిగి- నేను తిరిగి తిరిగి మావూరు వచ్చి పడ్డాను .

పడ్డ మొదటి రోజునే అను సూయ హోటల్ కి వెళ్లి అనుసూయతో " రొండుఇడ్లీ సాంబార్ - బిల్లు తీసుకో " అన్నాను ."ముప్పై రూపాయలు " అని ఆమె డబ్బులు తీసుకొని గల్లా లో వేసుకొని " అవును కానీ వెంకటరమణా . సాంబారు ఇడ్లీలు తినకు . అందులో మైదా పిండి ,గంజి పిండి మిగిలిపోయిన కూరలముక్కలు కలుపుతారు. నీకు మంచిది కాదు " అన్నది .

ఆమరునాడో మరెప్పుడో " ఓ ప్లేట్ పూరీ కి బిల్లు తీసుకో " అన్నాను . ఆమె నలభై తీసుకొని గల్లా లో వేసుకొని "అవును కానీ వెంకటరమణా . పూరీలు తినకు . అది నూనె సరుకు. అందులో మైదా ఉంటది ,అవి వేపిన నూనె ఎప్పటిదో ఎవరికీ తెల్వది . దీనికి తోడు సగం కుళ్ళిన దుంపలను టమోటాలను సంస్కరించి నీకు తినపెడతారు. నీకూ నీ ఆరోగ్యానికి మంచిది కాదు " అన్నది

ఉంకో నాడు " ఓ ఉల్లి మినపా కి బిల్లు తీస్కో అనుసూయ " అన్నాను . ఆమె డబ్బులు తీసుకొని " వేంకట రమణా - అట్టులో సుగర్స్ తప్ప శెక్తి ఏమీ ఉండదు .అట్టు ఎర్రగా కాలాలని చెప్పి అందులో షుగర్ , సగ్గు బియ్యం వేస్తారు . అందుకని అది తినొద్దు . ఎందుకు చెపుతున్నానో విను . నీకూ నీ ఆరోగ్యానికి మంచిది కాదు " అన్నది.

ఇవి కాదని నేను గారే తిన్నా , బజ్జీ తిన్నా, బోండా తిన్నా -- అనూ నాతో " అవ్వసలు తినకు . నీ ఆరోగ్యానికి మంచిది కాదు అని నసపెడుతూనే వున్నది . ఈ నస భరించ లేక రాణీ హోటల్ కి వెళ్ళాను .
రాణీ బిల్లు తీసుకుంటూ "వెంకటరమణము బావా . ఇప్పుడొస్తే వచ్చావులే కానోయి . మరింక రాకు .మాలో మాకు ఎన్నివున్నా అనుసూయ నాకు అక్క వంటిది . దాని ఫీలింగ్స్ కి నేను చేయెత్తి మొక్కుతాను .ఆమె వద్దన్న టిఫిన్స్ నేను మాత్రం నీకెందుకు పెట్టాలి? అందుకని ఏమనుకోకు . ఆరోగ్యం చెడకొట్టుకోకు " అన్నది .

" హమ్మా నీ యమ్మ " అని అనుకోని మళ్ళీఅనూ హోటల్ కె వెళ్ళాను .

సర్వర్ వచ్చి - రెండు ఇడ్లీలు పెట్టి అందుమీద ఎదో పొడి చల్లి ఇచ్చాడు . ఆ పొడిలో జీలకర్ర, ధనియాలు - మిరియాలు కొతిమీరి - కరేపాకు వెల్లుల్లి జీడిపల్పు అన్నీ వున్నాయి అన్నట్లు కమ్మని వాసనా వచ్చింది .
" నెయ్యి లో కొలెస్ట్రాల్ వున్నదన్నారని అది వేయటం లేదండి "   అని సర్వర్ అన్నాడు .

ఇడ్లీ తుంచి పొడిలో అద్ది రుచి చూద్దును కదా-- ప్రాణం చచ్చి పోయినది . అందులో ఉప్పు లేదు .
నేను బిల్లు కడుతూ " గొంతెండిన వాడు - ఎండిపోయిన నూతిలో పడి హెల్ప్ హెల్పూ అని అరిచినట్లు నా మనసు ఉప్పు ఉప్పు అని అరుస్తోంది . దయచేసి అది దయ చేయించు " అన్నాను .

" వెంకట రమణా - నన్ను కట్టుకున్న నా మొద్దు చచ్చి నాడు - నాచేత మసాలాలు ఉప్పూ కారాలూ నూనెలు దండిగా వేయించుకొని కమ్మగా తిని అర్ధాంతరం చావు చచ్చాడు . వాడి గుండె బలహీన పడింది అన్నారు . వాడు కనీసం నీలాగా పప్పు రుబ్బిన మనిషైనా అయి ఉంటే వాడి గుండెకు బలం చిక్కేదేమో . జాగ్రత్త పడక - పడాలని తెలీక వాడ్ని ఎట్లాగో పోగొట్టుకున్నాను .మరి నిన్ను కూడా పోగొట్టుకొలేను కదా . ఉప్పు నీ గుండె ఆరోగ్యానికి మంచిది కాదు- మంచిది కాదుఅర్ధం చేసుకో " అని కన్నీరు తుడుచుకుంది .

జీవితం అంటే ఇంతేను . లేటు వయసులో ఘాటు ప్రేమ దొరికితే , దీనిబ్బా జీవితం ఉప్పుకు దూరం అవుతుంది .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

10. విచారాన్ని కూడా రగిలించాల్సిందే **--**   24-04-25

నా భార్య అసాధ్యు రాలు .అందరికన్నా కాస్త ఎక్కువగా కీర్తి శేషురాలిని కావాలని ఆమె కోరిక . అంటే తాను పోయినా కానీ తన పేరు అట్లాగే వుండాలని - తనను ఎవరూ మర్చి పోకుండా ఉండాలని - కోరుతూ ఆమె తన చిన్న జీవితాన్ని గడిపింది అని .

మా ఇంటి పేరు ఐన "వారణాసి" వారి ఇండ్లల్లో ఎక్కడ ఏ   ఆడపిల్ల పుట్టినా - మా ఆవిడ ఉత్సాహ పడి "ఆ పిల్ల పెద్దమనిషి అయ్యే రోజుకు దానికో ఉంగరము చేయిస్తాను , లేదా బుట్టలు చేయిస్తాను లేదా గొలుసు చేయిస్తాను" అని నిర్ణయము తీసుకుంటూ ఉండేది   . ఆడపిల్ల అన్నాక పెద్దమనిషి కాకపోదు కదా ? అందుకు కనీసం 12 ఏండ్ల వ్యవధి కూడా దొరుకుతుంది కదా ? ఈ కాల వ్యవధిని ఆధారం చేసుకొని ఆమె నిదానంగా తాను అనుకున్న ఆ బంగారు వస్తువుని సమకూర్చుకొని - అసందర్భం రాగానే ఆ వస్తువును వారికి

బహూకరించి వచ్చేది . ఆమె ఆ సందర్భంలో నిఖార్సైన బంగారం - నిక్కచ్చిగా బహుకరిస్తుందని మా బాధువర్గం లో ఆమెకు గొప్ప కీర్తి . దీనినే ఆమె తన జీవితానికి కీర్తికి మూల కారణంగా ఎంచుకున్నది అనుకోండి .

ఆమె చని పోయినపుడు ఎందరో వచ్చారు .ఆమె కీర్తి శేషురాలు అయ్యింది అన్నారు . అందులో ఉన్న - ఎందరి లోనో ఒకరు ముఖ్యముగా మా ఇంటి పార్టీ వారు ఒకరు ఆమె మృతి పట్ల విచారమే పొందలేదని - వారి సెల్ఫోను సంగతేమిటో వారు చూసుకుంటూ కూర్చున్నారు అని నేను అనుకున్నాను . వారు నిన్ననో మొన్ననో నాకు ఫోను చేసి " మా పిల్ల పెద్ద మనిషయ్యింది . మీరు ఫంక్షన్ కి రావాలి అని పిలిచారు .

నేను ఆ ఫంక్షన్ కి వెళ్లి మెక్కి తిని ఆ పిల్ల తల్లీ తండ్రులతో " ఆమె సంగతి మీకు తెలిసిందే కదా . మీ అమ్మాయి కోసము అని - మొత్తము మూడు నవర్సుల తూకం లో చెవి బుట్టలు - గొలుసు చేయించి ఉంచింది . కానీ అవి ఎక్కడ దాపెట్టిందో నాకు చెప్పలేదు .కానీ అవి ఎప్పుడో ఒకప్పుడు నా కంట పడక పోవు . అవి కనపడగానే మీ సొమ్ము మీకు ఇవ్వక పోను . అందుకని మీకు ప్రస్తుతానికి ఏమీ ఇవ్వటం లేదు " అన్నాను . మొత్తానికి - ఏవో చెవిబుట్టలు క్రొత్తవి నాలుగైదు సెట్లు మా ఇంట్లో నిజంగానే వున్నవి . అందులోది ఒకటి ఇస్తే తీరి పోను . కానీ ఆమె మృతి పట్ల వారిలో ఏదన్న విచారం, కొంచెం కొత్త తరహాలోరగిలించాలని అనిపించి అట్లా చెప్పి వచ్చాను . " ఆమె పోయినందున మా అమ్మాయికి రావాల్సిన బంగారు వస్తువులు మాకు రాలేదు. అవి ఎప్పటికి వస్తావో ఏమో కదా ? అని వారు విచారిస్తారేమో అని నేను అట్లా చెప్పివచ్చాను .

"మనుషులు విచారాతీత వ్యక్తులు అయినారు . వారు ఇట్లాగా కూడా విచారించక పోతే మీరేమి చేస్తారో చెప్పండని మా భందువు ఒకాయన నన్ను అడిగాడు . ఈ రోజుల నాటికి, విచారం కూడా ఒక రగిలింప వలసిన గుణమే అయ్యింది కాబట్టి కాలానుగుణంగా అట్లా చేసి వచ్చాను , పునాది ఎదో ఆమెనే వేసుకున్నది కాబట్టి నా పని సులువైంది .

"నా మృతికి ఎవరో ఒక్కరైనా విచారించాలి" అని కోరుకునే వారు వారి కోరిక కు తగ్గ పునాదులు ముందునుండే వేసుకోవాలనే ది - ఇందులో నీతి .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

COMMENTS

BY **Veerasekhar Dhulipalla**

https://www.facebook.com/groups/412771029925082/user/100024244206588/

ఇలా బహుమతులు యిచ్చి విచారింపు కోరుకొనేవారికంటే, పుల్లలు పెట్టి (ఆ దరిద్రులవల్ల)అనిపించుకొనే స్థాయికి ఏదిగారు నేటి జనం. ఇపుడు కూడా ఏదో విధంగా ఏడ్పించే వారితో జాగ్రత్త గా ఉండాలి సార్. జీవితం అంతా బాధ పడేబదులు. ఫైన్ బాగుంది మీ పోస్టు, ఎప్పటికి గుర్తుంటారు మరి.

9.అనారోగ్య రహస్యాలు 23- 04-25

చంపే దెవరో ?చచ్చే దెవరో అన్నట్లు - చెప్పేదెవరో ?- చెప్పించుకున్నది ఎవరో ? అంటే --చెప్పేది "మా కపిల వస్తుశాస్త్రి " అడిగి చెప్పించుకున్నది నేను .

"మనిషిలో కుడి ఎడమ అనే విభాగాలు ఉన్నట్లు గా నే - మనిషిలో అరోగ్యం - అనారోగ్యం అనే రొండు విభాగాలు వున్నాయి . ఈ అరోగ్య - అనారోగ్యాలు లు ఒకే త్రాసులొని రొండు సిబ్బుల వంటివి అనుకుందాము . త్రాసు లోని రొండు సిబ్బులూ ఎంత ఖచ్చితంగా వున్నా కానీ అందులోని ఒక సిబ్బి - ఎప్పుడూ కూడా తనను ఎవరు ఏర్పాటు చేసారో వారి పక్షమే మొగ్గు చూపుతుంది . ఈ "అనారోగ్యము " అనే సిబ్బి దేముని పక్షమే మొగ్గుతూ ఉంటుంది . మనిషిని మొట్టి - మనిషిలోని రాక్షశ గుణాలను అదుపులో ఉంచటానికి అని - దేముడు అనారోగ్యము అనే సిబ్బిని తన పక్షము ఉండేట్లుగా రూపొందించు కున్నాడు. మనిషియొక్క దుష్ట ప్రవర్తనలకు అనుగుణంగా దేముడు ఈ అనారోగ్యము అనే సిబ్బిలో బరువులు వేస్తూ తీస్తూ మనిషిని కంట్రోల్ లో పెడుతూ ఉంటాడు . ఇహ "ఆరోగ్యము" అనే సిబ్బియే మానవ పక్షానికి వదిలి వేయబడింది . అందువల్ల ఎట్లా ఉంటే / ప్రవర్తిస్తే ఆరోగ్యంగా ఉంటానో అని తెలుసుకోవటం - అట్లా ఉండటమే మానవ కర్తవ్యము " " అని చెప్పి మా కపిల వస్తు శాస్త్రి ముగించాడు .

ఇలాంటిది ఇంకోటి చెప్పండి అని సభికులు చప్పట్లు చరిచి అడిగారు .అప్పుడు మా కపిల వస్తుశాస్త్రి ఇంకా ఇట్లా చెప్పాడు " ఈ మధ్యన ఒక యూ ట్యూబ్ వీడియొ చూసాను . అందులో ఓ బ్రాహ్మణోత్తముడు మాట్లాడుతూ " ఉదయం నిద్రలేస్తూనే - తలుపు కు వున్న గడిని మూడు సార్లు మోగించి నిద్ర లేస్తే సకల సిరి సంపదలు నట్టింటిలోకి నడిచి వస్తాయి " అంటూ ఓ కొత్త మూఢ అంధ విశ్వాసాన్ని ప్రతి పాదించాడు . పాతిక టన్నుల లారీ కింద చిన్న జాకీ పెట్టి దాన్ని అంగుళం అంగుళం చొప్పున పైకి లేపి - ఆ లారీకి తమకు కావాల్సిన మరమత్తులు చేసుకుని దానిని ముందుకు పరిగెత్తించినట్లు ఇతరులు తమ సమాజాన్ని పైకి లేపుకుని సంస్కరించికొని ముందుకు పరిగెత్తిస్తూ వున్నారు . కానీ మన బ్రాహ్మలు మాత్రమూ తమ లారీని రోజుకు ఒక అడుగు చొప్పున పాతాళం లోకి దింపి వేస్తూ - తమ సమాజము హీనమై పోతూ వున్నదని- నాశనము అయిపోతూ వున్నదని రోదన చేస్తూ వున్నారు . నేనేమి చేతునురా లింగా ??"

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కాల్పనిక రచన ఎక్కువమంది చదువరులే అన్న ఉద్దేశ్యముతో పూర్తి ఎడిటింగ్ జరపలేదు

8. నాన్న గారి అబ్బాయి 22-04-25

మీ నాన్న గారి అబ్బాయి అంటే అది మీరే అయినట్లు , మా నాన్న గారి అబ్బాయి అంటే అది నేనే . మానాన్న గారి పేరు లక్ష్మి నర్సింహయ్య గారు . అయన ఉదయం నాలుగు లోపే నిద్ర లేచేవారు . లేస్తే లేచాడు మనదేం పోయింది అనుకోవటానికి వీలు లేకుండా , నన్ను కూడా అయన తో పాటే నిద్రలేపి కూచో పెట్టేవాడు .   కూచోపెట్టి - ఓ కిరసనాయిలు దీపము వెలిగించి నా ముందు పెట్టి "చదువుకో " అని ఆర్డర్ వేసే వాడు .

ఆకాశం లో అదేదో చుక్కను చూసి, తెల్లవారు జాము నాలుగు అయ్యింది అని ఆయనకు ఆయనే ఓ అంచనా వేసుకొనే మా నాయన -- ఒక్కో సారి ఎదో నక్షత్రాన్ని చూసి - అప్పుడే "తెల్లవారు   ఝాము నాలుగైంది " అని ఆశ్చర్యపడుతూ -- తెల్లవారు   ఝాము రొండింటికే నిద్రలేచి- అయన తో పాటు నన్ను కూడా నిద్ర లేపే వాడు .   మా ఇంట్లో ఓ గడియారం లేని దరిద్రం వల్ల అట్లా జరిగేది . ఏ తెల్లవారు ఝామునైనా సరే నేను లేచి చదివింది సూన్యం. కానీ నేను తెల్లవారు ఝామున లేచి ఎదో కస్టపడి చదువుతున్నాను అన్న నమ్మకంతో - మా నాయన తాను కస్టపడి సంపాదించి నది తెచ్చి నా కంచములో పెట్టే వారు. అలాగా తినటానికి ఎదో వుండుతూ ఉండబట్టి -అది తిని నేను ఎదో చదువుతూ వచ్చాను .

తెల్లవారు ఝామునఉదయం నాలుగింటికి నిద్రలేచి- ఎదో చదివాను అనిపించి - మా అమరావతి యొక్క కృష్ణా నదీ తీరానికి వెళ్లి కాలకృత్యాలు తీర్చుకొని వచ్చి - మా నాన్న కష్టాన్ని - కంచం లో ఉన్న చద్ది అన్నము - ఆవకాయ గా తినే వాడిని . మామూలు రోజుల్లో అయితే బడికి వెళ్లి మధాహ్నము ఇంటికి వచ్చి తినటమూ మళ్ళీ బడికి వెళ్ళటమూ - అదే ఆది వారమైతే , బడికి బదులు ఆడుకోవటానికి వెళ్ళటమూ -వెళ్లి వచ్చి, తిని , మళ్ళీ ఆడుకోవటానికి పరిగెత్తటం చేసి - మా తండ్రికి ఏ పని లోనూ తోడ్పడకుండా నా వినోద కాలక్షేపం ఎదో నేను చేసుకునే వాడిని . మా నాన్న కష్టార్జితాన్ని - ఉదయపు చద్ది అన్నము - మధ్యాన్నపు పప్పు- అన్నము గా   తిని ఓ హ్యాపీ నిద్రపోవటం - ఆ నిద్ర లేచి షికారులు తిరిగి వచ్చి - మళ్ళీ అదే కష్టార్జితాన్ని రాత్రి అన్నము పులుసు గా తిని మళ్ళా నిద్రించటం వంటి అలవాట్లతో నా జీవితాన్ని సుఖంగా గడిపి " ఇలాటి రోజులు మరల తిరిగి రావు " అని అనేక మారులు అనుకున్నాను . నేను కేవలము , తినటమూ నిద్రపోవటమే చేస్తే ఎప్పుడు చదువుతాను? అందువల్ల మెలుకవ వచ్చినపుడు ఎదో కొద్దిగా చదివే వాడినే . మా వాడు కష్ట పడి చదువు తున్నాడు అని మానాన్న చేసిన ఊహకు తగ్గట్లు నేను ఏదన్నా చదివి ఉంటే నేను మీ వూరికె కలెక్టర్ను అవదగ్గ వాడిని అయివుందును. . అయివుంటే ఈ రకంగా మీతో మాట్లాడే వాడిని కూడా కాదు . బిర్ర బిగుసుకొని కూచోనుండే వాడిని .

ఇప్పటి నేను , 37   ఏండ్ల పాటు రైల్వే   ఉద్యోగము చేసి రిటైర్ అయ్యి -- ఉదయం ఆరుకు నిద్రలేచి- కాఫీ తాగి   కాలకృత్యాలు తీర్చుకొని వచ్చి - నా కష్టార్జితము ఐన పెంక్షన్ ని ఇడ్లీ - సాంబారు -- అట్టూ - ఆవకాయ గా తినటమూ - ఆపై ఎదో ఎదో కాలక్షేపం చేసి మందులు

వేసుకొని పడుకోవటం - ఆ నిద్ర లేచి మధ్యాన్నాపు - అన్నము పప్పు తిని మళ్ళీ నిద్రపోవటం - ఆ నిద్ర లేచి షికారులు తిరిగి వచ్చి - మళ్ళీ రాత్రి పూట అన్నము పులుసు తిని మళ్ళా నిద్రించటం చేస్తూ వున్నాను .

నా కొడుకు ఎల్లకాలమూ తన "బాల్యములో తిన్నట్లే తిని , సుఖంగా నిద్రించు గాక " అనే కోరికతో- నే - నా తండ్రి అయన కష్టార్జితం తో నాజీవితానికి పునాది వేసాడు . నేను ఆయనను సుఖపెట్టలేదు కానీ అన్నీ చూసుకొని "నేను నీకు వున్నాను" అనే భరోసాను మాత్రం కలిగించ గలిగాను . అప్పట్లో అంతగా తెలివి, జ్ఞ్యానము లేక పోవటం వల్ల"తండ్రిని సుఖపెట్ట వలెను " అన్న ఆలోచన నాకు రాలేదు . భాధ్యతలు నిర్వర్ధించిన చాలును అనుకున్నాను .

నాకొడుకు నా కష్టార్జితం తో తిని చదివి పెరిగి పెద్ద ఐ నాడు కదా? - వాడుకూడా ఉద్యోగాలు చేసి రిటైర్ అయ్యి ,నా లాగా నే తినటం నిద్ర పోవటం చేస్తాడు . ఈ లోగా, వాడుకూడా తన కొడుకులకు చదువులు చెప్పించి - వారు కూడా రిటైర్ అయ్యాక తనలాగే తిని హాయిగా నిద్ర పోయే ట్లు చూసుకుంటాడు .

గురు పరంపర అంటే తండ్రి -తిండి - నిద్ర-- లే . "వందే గురు పరంపర" అని మొక్కుతున్నపుడు మనము అది గురువు ఐన తండ్రికే మొక్కుతున్నాము . తండ్రి మన పాటికి ఈశ్వరాంశ సంభూతుడు . తల్లి అర్ధనారీశ్వరి. ఆమె అనేక విషయాలలో భర్తతో విభేదిస్తుంది, వాదిస్తుంది, పోరాడుతుంది . కానీ "చదువు చదువు" అంటూ, తండ్రి పిల్లలతో చేసే పోరులో తాను తల దూర్చక , ఎప్పుడూనూ భర్త పక్షానే నిలుస్తుంది . ఇలాగా నా తల్లీ - మీ తల్లీ అర్ధ నారీశ్వరీ రూపాలు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత రచన

7."మా సీతా మహాలక్ష్మి కళ్యాణం " 06-04-25 శ్రీ రామ నవమి

పొద్దునే లేచి టిఫిన్ చేద్దాము అని ఎప్పుడూ వెళ్లే టిఫిన్ బండి వద్దకు వెళ్ళాను .'ఇవాళ రాముల వారి కళ్యాణము కదండీ అందుకని టిఫిన్ వేయలేదు " అని ఆయన చెప్పాడు . రెగ్యులర్గా వచ్చే కస్టమర్లకి ఇలా చెప్పాలనే అయన అట్లా నిలబడినట్లు వున్నాడు.

ఆయనతో నాకున్న పరిచయాన్ని బట్టి అయినను మొహమాట పెట్టుతూ అనేకం మాట్లాడి "ఇవాళ కూడా లక్ష్మిని సంపాదించండి. ఆ సంపాదించినా దానిలోనుండి - రామ కళ్యణపు ఖర్చులకు అని పందిళ్ళకు చందా ఇవ్వండి . రాముని కైనా సరే పెళ్లి ఖర్చులు ఉంటాయి ? లక్ష్మి దేవి లేనిదే అయన పేళ్ళి జరగదు కదా ? " అన్నాను .

అయన అప్పటి కప్పుడు రొండు ఉల్లిపాయలు నాలుగు పచ్చి మిర్చీలు రొండు టమోటోలు తొరిగి నాకోసం అని టమోటో బాత్ అనే ఉపమా ని చేసి దానిపై రొండు జీడీ పప్పులు అద్ది - అది నాకిచ్చాడు . నేను ప్లేటును నాకీ నాకీ తిన్నాక " బిల్లు యాభై అయ్యిందండీ " అన్నాడు .

"అదేమిటి ? ఇదే టిఫిన్ కు మీ దగ్గర 30 రూపాయల ఏ కదా చార్జీ?

" అవునండీ - కానీ ఇవాళ రామ కళ్యాణము కదా ? రాముని కల్యాణానికి లక్ష్మిని సంపాదించమని మీరే చెపితిరి . అందుకని ఒక ఫది రూపాయలు అదనంగా వేసాను . ఇక సీతా మహాలక్ష్మి గారు వున్నారు కదా? వారు కూడా " డబ్బు లేందే ఈ సీతా మహాక్ష్మి కళ్యాణము మాత్రము అవుతుందా ? అని అడిగారు . అందుకని మరో ఫది వేసాను . అన్నాడు .

అప్పుడు నేను " నేను ఇచ్చిన వందా అలాగే ఉంచుకోండి. నాకు ఇవ్వాల్సింది ఆ రామునితో మా సీతా మహాలక్ష్మి కల్యాణాపు ఖర్చులకు ఇవ్వండి . ఎంతైనా ఆమె మా తల్లి కదా . మీకన్నా నేను నాలుగు రెట్టింపు లు ఎక్కువగా ఇవ్వాల్సిందెను " అన్నాను .

రోడ్డు మీద ఒక సీతారాముల కళ్యాణపు పందిరి వేసి
సీతారాముల కళ్యాణమును తల పెట్టినది ఈయనేను . నేను ఆయనను అడిగి కల్యాణానికి ఎంత అవుతుందో అనే అంచనా తెలుసుకొని - అందులో మూడో వంతు " మా సీతామహాలక్ష్మి " కళ్యాణపు ఖర్చులకు అని ఫోన్ పే చేసి వచ్చాను .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

6.అమ్మ నాకోసం చూసింది ..



04 -04 -25 శుక్ర వారపు ఉదయం వెళ్ళేటప్పుడు నేను మనసులో అనుకోని వెళ్లిన పనులు వేరు . చేసిన పనులు వేరు . పెనుమాక అనే ఊరి గ్రామస్థులు అందరూ కలసి ఒక రామాలయము కట్టుకొని నేడు దానిలో విగ్రహ ప్రతిష్టాపన జరిపి -ఊరి అందరికీ భోజనాలు పెట్టారు . ఈరోజు ఏదో కాంటీన్ లో భోజనం తిని గడుపు దాము అనుకుంటూ అనేక పనుల మీద తిరిగిన నేను నేను ,చివరకి ఆ భోజనం చేసి ఇంటికి వచ్చాను .

కుర్చీలో కూచున్న వారు కాస్త ముందుకు వంగి రావాల్సిన వారికోసం వీధిలోకి తొంగి తొంగి చూస్తూ వుంటారు. నేను మా ఇంటి గేటును సమీపించే సరికి - మా ఇంటి దేవత ఐన బాల చాముండేశ్వరీ దేవీ రాతి విగ్రహం సజీవంతో వున్నా దాని వలె దర్శనమిచ్చి -ఆపై తన నిరీక్షణ ఫలించిన దాని వలె వెనక్కి సర్దుకొని కూచుని- తిరిగి ఎప్పటి వంటి శిలగా మారింది . "

"అమ్మా నా కోసం నీవు ఎదురు చూస్తూ ఉన్నావా ?" అని నా ఆత్మ అన్నది .అప్పుడు నా మెదడు నిద్రలేచి "ఇవాళ నేను ఇటువంటి ఆలోచనలు ఏమీ చేయలేదు . పూర్తి లౌకిక ఆలోచనలే చేసాను . ఇప్పుడు నువ్వు చూసినది నేను సృష్టించిన భ్రమలకు ఊహలకు దృశ్య రూపము కాదు . అదేదో నిజంగా జరిగింది . మిట్ట మధ్యాన్నపు ఎండలో, కరెంటు లేని ఇంటిలో, ఏసీ లేని గదిలో - మంచుగాలి వంటి చల్లదనము ప్రవేశిస్తే దానికి ఎవరు కారణమో - వారే నీవు చూసినదానికి కారణము " అని చెప్పింది .

"నేను అసంకల్పితంగా " అమ్మా నీవు నాకోసం ఎదురు చూస్తూ ఉన్నావా ? నా కోసం నా ఇంటి వద్ద ఎదురుచూసే స్త్రీ మరణించింది అనే భ్రమలో వున్నాను . భార్య మరణించినా నా తల్లి పైన నువ్వు అట్లాగే వున్నావు అని తెలుసుకోలేక పోయాను . నువ్వు నా అమ్మపై నాకోసం ఎదురు చూసావు . నేను రావటం చూసి నిబ్బర పడ్డావు . నేను ఒంటరిగా లేను తల్లి గల పిల్లవాడిగా వున్నాను " అనుకున్నాను.

నా కోసం ఎదురుచూసిన తల్లికి ఏమి చేయాలి అని ఆలోచన వచ్చింది . సాయంత్రం టీ తాగటం కోసం ఉంచుకున్న పాలను తీసుకు వెళ్లి మా బాల చాముండేశ్వరీ మాత విగ్రహానికి నివేదన చేసాను .

మరుక్షణమే ఒక పిల్లి వచ్చి ఆకలి ఆకలిగా ఆ పాలు తాగి వెళ్ళింది .
అమ్మవారు ఆ పిల్లి మీదనూ - నా మీదనూ సమమైన దయ పొంది - నాకు తన రూప దర్శనం ఇచ్చిందని నేను నమ్ముతాను . నేను గొప్ప భక్తుడను కాకపోయినా తన దయా గుణం చేత ఆ తల్లి నా కోసం ఇట్లా చేసింది అని చెప్పుకుంటాను .

వారాణసి ఉమా శ్రీ రామకృష్ణ కు క్లగిన స్వీయ అనుభవం .
5.సమురాయ్ తెలివి వన్ టూ త్రి . 03-04-25

జపాను దేశం లో సమురాయ్ అంటే- వున్న మనదేశపు చక్రవర్తి కింద వుండే రాజు వంటి వాడు

ఒకటి- ఒక సమురాయ్ గారు సభ తీర్చి తన తోటి సమురాయ్ లను ని కలవాల్సి వచ్చింది అనుకోండి . అప్పుడు వారొక విందు కు రమ్మని తన తోటి వారిని పిలిచే వారు . కోట గుమ్మం వద్ద ఓ కోడిపుంజును కట్టి ఉంచే వారు . వచ్చిన సమురాయ్ లు - ఆ కోడి పుంజుకు మొక్కి లోనికి రావాలి. కారణం - కాసేపటి కల్లా నీ బంధు మిత్రులను వేపుడు పెట్టుకొని తింటాము - అలనే పాపా చింతన మాత్రం కాదు. ప్రపంచ పెద్దలందరి ప్రకారము సర్వము కాలా ధీనము . అంటే కాలానికి లోబడనిది ఏదీ లేదు . జపాను వారి ప్రకారము -కాలము కోడిపుంజుకు లోబడి ఉంటుంది .సూర్యుడిని నిద్రలేపేది అదే కాబట్టి అని . ఒక సమురాయ్ వచ్చి కోడి పుంజుకు మొక్కినపుడు " కాల ప్రభావము అంచనా వేయలేనిది - ఇవాళ్టి నేను రేపు ఏమిటో " అనే మన స్తత్వాన్ని ప్రకటించినట్టు భావిస్తారు . మొక్క కపోతే " ఎవరైనా సరే నన్నేమి చేస్తారు? " అన్న అహంభావాన్ని ప్రకటించినట్లు అని భావిస్తారు .ఈయన కోడి పుంజుకు మొక్కిండా లేదా అనేది రహస్య భటులు గమనిస్తూ ఉండి విషయాన్ని తమ రాజుకు నివేదిస్తారు . " కాల ప్రభావము అంచనా వేయలేనిది - ఇవాళ్టి నేను రేపు ఏమిటో " అనే తత్త్వం వాడితో స్నేహము చేయటం తేలిక అని -" ఎవరైనా సరే నన్నేమి చేస్తారు? అనే అహంభావి వాడు ఎప్పటి కైనా మన శత్రువే అవుతాడు " అని ఆ విందును ఇచ్చే సమురై భావించే వాడు. ఇట్లా ఓ విందు

ఇవ్వటం ద్వారా సమురైలు తన మిత్రులెవరో సెత్రువులు ఎవరో తేలికగా అంచనా వేసుకునే వారు .
" నీకన్నా నేనే బలవంతుడిని నువ్వంటే నాకేం భయం లేదు " అని చెప్ప దలుచుకున్న వారు ఇదే సందు అని కోడికి మొక్కకుండా సభలోకి ప్రవేశించి తమ అభిప్రాయాన్ని పబ్లిక్ గా ప్రకటించు కునే వారు . ఎందుకంటే తనలాంటి ఆలోచనలో వున్న వారు ఇంకా ఎవరైనా ఉంటే వారు కూడా తన తో చేయి కలుపుతారని . చివరికి ఇదంతా మన దేశపు రాజులు కౌరవ - పాండవ పక్షంగా విడిపోయినట్లు ఉండేది . కొద్ది పాటి తెలివితో సమురైలు ఇట్లాంటి పనులు సాధించే వారు .

రెండు- పైన చెప్పినట్లే విందు జరుగుతోంది అనుకోండి . వచ్చే అతిధుల లోని మొగవారు పాదాల దాకా జీరాడే గౌన్ వంటి దుస్తులు ధరించి రావాలి అని నియమం పెట్టే వారు. వారు కోటలోపలికి ప్రవేశించే టపుడు కావలి భటులు వారి పాదరక్షలను తీసి కళ్ళకు అద్దుకొని తీసుకెళ్లి పక్కన పెట్టే వారు . నిజానికి ఈ పని ఒత్తి నయవంచన . నిజానికి మీరు చేసిన పని ఏమిటంటే ? వచ్చిన అతిధి ,పాదాల దాకా జీరాడే గౌన్ కింద ఇంకా పొడవైన పైజామా వేసుకున్నాడా లేదో చూడటమే . "పొడుగాటి గౌను వేసుకొని విందుకు రావాలి " అనే ఆహ్వానము అందుకున్న వారు లోపల తప్పని సరిగా మన పైజామా వంటిది వేసుకుంటారు కదా ? ఇందులో రాజు పట్ల అణుకువ వున్న వారు - కాలు పొదుగుని మించి చాలా పొడవైన పైజామా ని తొడుక్కుని వచ్చే వాఋ . "మీరు పాదాల దాకా జీరాడే గౌన్ వంటి దుస్తులు ధరించి రావాలి అనే పిలుపు లోనే " మీరు తప్పని సరిగా చాలా పొడవైన పైజామా ధరించి రావాలి" అన్న ఆర్డర్ కూడా కలిసి ఉన్నట్లు. అందుకని వచ్చే వారు పాదాలను కప్పి వేస్తూ నేల మీద జీరాడుతున్నట్లు గా వుండే పైజామా వేసుకొని వచ్చేవారు .. భటులు పాదరక్షలు తీసుకునే నెపంతో వచ్చిన వారి లోపలి పైజామాలు పొడుగ్గా ఉంది నేలను ఊడుస్తున్నావా లేవా అని పరిశీలించే వారు . ఇదంతా ఎందుకంటే ?
జీరాడే పైజామా వేసుకున్న వ్యక్తి సభలోకి ప్రేవేసిస్తూనే పరుగెట్టు కెళ్ళి రాజు మీద సర్ప్రైజు అట్టాక్ చేయలేడు కాదా ? ఎందుకు చేయలేడు అంటే కాళ్లకు అడ్డం పడేంతటి లూజు పైజామాతో ఎవరూ వేగంగా పరుగు పెట్టలేరు కాబట్టి . ఒకవేళ ఇతడు వెళ్లి రాజుగారి మీద పడ్డాడే అనుకుందాము - అప్పుడు అతడు రాజ భటులకు చిక్కకుండా ఎక్కువ దూరము పరిగెత్తి పారిపో లేడు కదా ? అతనిని తేలికగా పెట్టుకోవచ్చు కదా ? అందుకని కూడా.
ఇది కాకుండా - ఒక సమురాయ్ మరొక సమురాయ్ ని తన ఇంటిలో ని విందుకు పిలిచి - ఆపై అతన్ని హతమార్చే వీలు కూడా ఉంది . - పిలిచిన సమురాయ్ - వచ్చిన సమురాయ్ ని చంపదలిచి ఉంటే - వచ్చిన అతడు కీడు శంకించి సభలోనుండి పారి పోకుండా కూడా ఈ లూజు పైజామా ఆపుతుంది . ఇట్లా చూసినపుడు - నేను నన్ను విందుకు పిలిచిన సమురాయ్ తో నేను శత్రువంతో లేను .అతనితో శత్రుత్వము కలిగించుకో గల పనులేమీ చెయ్యలేదు " అన్న మనో ధైర్యము ఉన్న వాడే ఈ విధమైన విందుకు హాజరు అయ్యే వాడు . ఈ మనో ధైర్యం లేని

ఆ సమురాయ్ "నన్ను చంపివేస్తారేమో ?" అనే సెంకె తో ను భయంతో ను ఈ విందుకు హాజరు అయ్యే వాడు కాదు .
ఇట్లాగా సమురాయ్ తెలివిగా తన మిత్రుడు ఎవరో శత్రువు ఎవరో కని పెట్టుతూ వుండే వాడు .

మూడు - కొన్ని సినిమా పెళ్లిళ్లలో - బాగా జీరాడే తెల్లని గౌను తో - తల మీదుగా వెనక్కి వచ్చి నేల మీద పడి జీరాడే - పది మీటర్ల పైగా పొడగు ఐన వస్త్రాన్ని ధరించిన పెళ్లికూతురుని చూస్తూ ఉంటాము . అదేదో అందం కోసం అనుకుంటాము . నిజానికి అదో అందం గానే ఉంటుంది . కానీ పెళ్లి కూతురి కి ఆ డ్రెస్ కొని ఇచ్చిన ఆమె తల్లి తండ్రుల ఉద్దేశ్యము ఏమిటంటే - "మా పిల్ల మధ్యలో లేచి -- నాకీ పెళ్లి ఇష్టం లేదు అంటూ పారి పోదు { రన్ అవే బ్రైడ్ కాదు } " అని మొగపెళ్లి వారికి చెప్పటమే. ఎట్లాగంటే అంత లూజు గౌను తో - తల మీదగా వేలాడే అంత పొడపైన వస్త్రంతో ఏ పెళ్లి కూతురూ పరిగెత్తి పారి పోయి రన్ అవే బ్రైడ్ కాలేదు కదా ? అదీ సంగతి .

వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి స్వంత రచన

4.నేటి నా మధుర స్వప్నము 31-03-25

ఇవాళ తెల్ల వారు ఝామున ఓ కల పడింది . అది అమెరికా అనుకుంటాను , ఓ రోడ్డు పక్కన ఓ చిన్న మన ఇండియా కిళ్లీ బడ్డీ లాంటిది వుంది - అందులో ఉన్నా యన ఉద్యోగాలు ఇస్తున్నాడు. వందలాది మంది తీసుకుంటూ వున్నారు . ఇంతలో మా అబ్బాయి కనపడి " ఇదిగో నాన్నా అంటూ " ఓ పెద్ద డాలర్ల నోట్ల కట్టని ఊపి - నాకు చూపిస్తూ " నువ్వుకూడా నుంచో - అని చెప్పి ఏటో వెళ్ళిపోయాడు . ఆ నోట్ల కట్ట అతని ని ఉద్యోగంలో చేరమని చెప్పి ఇచ్చిన అడ్వాన్స్ అనుకున్నాను.

నాకుమారుడు ఇస్రో నుండి పీహెడీ చేసివున్నాడు . అతడు అమెరికా పోవాలని నాకేమీ కోరిక లేదు . పోవాలని అతనికీ లేదు . కానీ తన చదువు ను బట్టి అతడు నాసా కు అప్లై చేసివున్నాడు . ఈ చదువుచూసి -పిలిచి పిల్లనిచ్చినట్లు - అమెరికా వారు పిలిచి మెరీ ఉద్యోగము ఇస్తారు" అని నా మనసులో ని అట్టడుగు పొరల్లో ఓ నమ్మకం వుంది కాబోలు . అది ఈ స్వప్నంగా బయట బడింది .

రోడ్డు పక్కన ఓ చిన్న కిళ్లీ బడ్డీ కొట్టు అనేది నా స్వప్నం లోకి ఎట్లా వచ్చింది ? దీనికి ఒక కారణం వుంది . ఫిలిప్పీన్స్ దేశం లో సగం మంది కి పైగా యువకులు వ్యాపార వాణిజ్య యుద్ధ నౌకలపై హెల్పర్స్ గా పని చేస్తారు . వారు ఒక సారి దేశము వదిలితే తిరిగి సొంత దేశము చూసేది సంవత్సరాల తరవాతనే . అదీ సముద్రము పాలు కాకుండా ఉంటేనే . ఈ

ఫిలిప్పీన్స్‌లో రోడ్డు పక్కన కిళ్లీ కొట్టు లాంటిది పెట్టి న "వ్యక్తి " "వాంటెడ్" అనే బోర్డును మెడలో వేసుకొని కూచుంటాడు . ఆ బోర్డు మీద ఏ షిప్ మీద పని వున్నదీ ?- షిప్ఎంత కాలానికి వెనక్కి తిరిగి వస్తుంది?   - ఏ దేశపు తిండి పెడతారు ? - ఎంత జీతం ఇస్తారు ? అనే వివరాలు రాసి ఉంటాయి . అది చదివిన యువ అభ్యర్థులు   తమ అర్హతలను తెలిపి ఆ వుద్యోగం పొందగలిగితే - వారి చేతిలో అడ్వాన్స్ పెట్టి - దానితో పాటు ఆ "వాంటెడ్ అన్న బోర్డు" ను కూడా ఆ అభ్యర్థికే ఇచ్చి వేస్తారు . బోర్డు తీసుకున్నాక వేరే మరొక మంచి ఉద్యోగం వచ్చినా అందులో   చేరగూడదు అనేది ఆ దేశపు యువకుల నైతిక నియమం . "నీకు వుద్యోగం ఇచ్చాము కాబట్టి ఆ వుద్యోగం కోసం ఇంకో అభ్యర్థిని వెతుక్కోము" అనే హామీని అబ్యర్దికి ఇవ్వటం కోసమే ఆ వాంటెడ్ బోర్డు ను యువకునికి ఇచ్చి వేస్తారు . ఈ కధనాన్ని నేను ఫారెన్ టీవీ ప్రోగ్రామ్స్ లో చూసాను . అందు వల్ల - చివరికొచ్చి - అమెరికాలో ని ఓ కిళ్లీ కొట్టు లాంటి దానిలో ఏవో ఉద్యోగాలు ఇస్తున్నట్లు నాకు   కల పడింది { {అసలు సంస్థ దెగ్గర ఎన్ని ఉద్యోగాలు ఖాళీగా వున్నా గానీ   ఈ వాంటెడ్ అన్న బోర్డులో ఒకే ఒక వుద్యోగం గురించి వేస్తారు . ఆ ఉద్యోగం భర్తీ కాగానే ఆ కిళ్లీ కొట్టు అయన ఇంకో బోర్డు మెడలో వేసుకుంటాడు -అదీ వారి సెలక్షన్ పద్దతి }.

మా అబ్బాయి ఏటో వెళ్ళిపోయాడు గా . నేను వుద్యోగం కోసం క్యూ లో నుంచున్నాను . నేను వుద్యోగం లోనుండి రిటైర్ అయి పోయి కూడా ఇంకా ఎదో వుద్యోగం చేయాలని ఉత్సహ పడుతూ - కోరిక పడ్తూ వుంటాను   . ఆ కోరికే నేను వుద్యోగం కోసం క్యూ లో నుంచున్న స్వప్నమైంది .

క్యూ లో నా ముందు న ఓ ఇండియన్ అయన నిలుచొని వున్నాడు . నేను అయన ను ఫాలో   అవుతూ అయన   ఎటు పోతే అటు పోయాను . అయన నాలాగే వుద్యోగం కోసం వచ్చాడని ఊహించి నేను ఆలా చేసాను . మనకు ఏమీ తెలియనప్పుడు - క్యూ లో -- మన ముందు వాడిని కాపీ కొట్టటం సేఫ్ అనే భారతీయ మనస్తత్వము - ఇట్లా నా కల లోకి వచ్చింది .

నా ముందు ఉన్న అయన పోయి పోయి ఒక కంపెనీ కాంటీన్ లాంటి దాని దెగ్గరకు పోయినాడు . అయన ఏమీ తినలేదు . కాబట్టి నేనూ ఏమీ తినలేదు . కానీ నాకు ఇష్టమైన మసాలా మినపట్టు అక్కడ కనపడింది . దాని రేటు మూడు డాలర్లు అని నేను తినలేదు . తిన్నాక పని చేయటం కష్టం అని అయన తినలేదు అని నేను అనుకున్నాను .

అమెరికా డాలరును ఇండియా రూపాయల్లోకి మార్చి లెక్క చూసుకొని ఇక్కడ వారు పొట్ట మాడ్చుకుంటారు - అని ఎప్పుడో ఎవరో నాతో అన్న విషయము ఇప్పుడు నా స్వప్నం లోకి వచ్చి ఇట్లా తొంగి చూసింది .

నాముందు అయన కాంటీన్ అంతా కలియజూసి - వెనక్కి తిరిగాడు . నేనూ ఆయన్ని ఫాలో అయ్యాను . అయన తిరిగి వస్తూ -- కొంచెము రోడ్డు సైడు గా ఆగి ఫాంటు జిప్పు తీసాడు .అప్పుడు అమెరికన్ పోలీస్ ఒకడు అడ్డు వచ్చి ఇక్కడ అటువంటి పని చేయ వీలు లేదు అని చెప్పి "గన్" బయటికి తీసాడు . అప్పుడు అయన - పోలీసు ఆయన్ను బ్రతి మాలుకొని " ఆ కాంటీన్ లోవాష్ రూమ్ వాడి-- దానికి పే చేయటానికి కావాల్సిన డాలర్ నా దెగ్గర లేదు . నాకు ఆగటం లేదు " అంటూ చెప్పాడు . అయితే ఈ ఒక్కసారికి కానివ్వు అని ఆ అమెరికా పోలీసు పర్మిషన్ ఇచ్చాడు .

-- యూరిన్ పాస్ చేయటం కోసం అని ఈ దేశంలో ని ఎక్కడైనా ఒక ఐదు రూపాయలు చెల్లించ వలసి రావటం మీద నిరసనగా - మన మొగవారు రోడ్డు పక్క మూత్ర విసర్జన చేస్తూ ఉంటారని నాకో అభిప్రాయము . ఆ అభిప్రాయము ఈ స్వప్నమై దర్శనమిచ్చింది అనుకుంటా .

నా ముందటి అయన మూత్ర విసర్జనకు పర్మిషన్ సంపాదించగానే నేను ఎగిరి గంతు వేసి ""ఆ పోలీసు వాడు ఆయనకు ఇచ్చిన పర్మిషన్ నాకు ఎందుకు ఇవ్వడు? నేను కూడా మూత్ర విసర్జన కావించేస్తాను" . అని నిర్ణయం తీసుకున్నాను .---- నిర్ణయం తీసుకున్న వెంటనే నిద్ర నుండి మెలుకువ వచ్చింది . టైం చూస్తే ఉదయం06.30 అయివుంది. నేను అర్జెంట్ గా వాష్ రూమ్ కి వెళ్లి వచ్చాను .

నిన్న అనగా "30-03-25 " న "వారి పని మనిషి" .. అని ఒక కధ రాసాను. అందులో మూత్ర విసర్జన దాని సమస్యలు గురించి కొంచెము హాస్య పూర్వకమైన ప్రస్తాపన వుంది . అది చదివిన వారిలోని ఓ స్త్రీ ." దీన్ని గురించి ఓ కధ ఎందుకు ? ఇలాంటివి ఎందుకు రాస్తారు ? తెల్లవారు ఝామున వెళ్లి వస్తే సమస్య తీరి పోయేది కదా ? అంటూ నా పోస్టు పట్ల తన నిరసన తెలిపింది .

" ఎంత తెల్ల వారు ఝామున వెళ్లి వచ్చిన గానీ - నిద్ర లేవగానే వెళ్లి రావటం అనేది మన ఆరోగ్యము ను తెలుపుతుంది - వెళ్లి రావటం లేదన్నది మన అనారోగ్యము ను గురించి తెలియ పరుస్తుంది " అంటూ నేను ఏదో బదులు ఇచ్చాను .తెల్ల వారు ఝామున వాష్ రూమ్ కి వెళ్లి వచ్చినా గానీ - సూర్యోదయముతో పాటుగా నిద్ర పూర్తిగా మేల్కొని దినచర్యకు ఉపక్రమించే ముందు -- ఒక సారి వాష్ రూమ్ కి వెళ్లి రాక పోవటం అనేది ఏదో పెద్ద అనారోగ్య సమస్యకు సూచన అని నేను నా ఆ కధలో చెప్పా దలిచాను .ఈ విషయము నా మనస్సు త్రికరణ శుద్ధిగా నమ్మింది కాబట్టే రాసాను అనుకుందాం . ఇప్పుడు అదే విషయము స్వప్నమై వచ్చి నన్ను ఉదయం 06 .30 కె నన్ను నిద్రలేపి నన్ను వాష్ రూంకి పంపింది .

మన టీవీల వారు - ఆధ్యాత్మికత మీద తప్ప మరీ దేనిమీద అవగాహనలు కల్పించ నట్లు-- విదేశాల టీవీలు వారు కేవలం ఆరోగ్యం మీద అవగాహన కల్పించే కార్యక్రమాలుమాత్రమే

ప్రసారం చేస్తూ వుంటారు . ఓ జపాన్ టీవీ ప్రోగ్రాం ప్రకారం --సేరీరానికి సంతోషాన్ని - సౌఖ్యాన్ని - సుఖ నిద్రను ఇవ్వటమే మెదడు యొక్క మొదటి ప్రయారిటీ.{ అందుకనే అన్ని కారణాలకూ అతీతంగా మెదడు ఆల్కహాల్ ను ప్రేమిస్తూ ఉంటుంది } కానీ ఈ సుఖ నిద్రయే ఆరోగ్యము పాలిట సెత్రువుగా మారుతున్నది అనుకున్నపుడు - మెదడు శరీరము యొక్క సుఖ నిద్రను చెడగొట్టటమే తన మొదటి కర్తవ్యం గా పెట్టుకుంటుంది . రాత్రి నిద్రలో జమ పడిన మూత్రము ఎన్నో కల్మషాలతో నిండి ఉంటుంది . అది ఎక్కువ కాలము వంటిలో నిల్వ వుండటము శరీ రానికి ఎంతో హాని . అందువల్ల మెదడు ఎంతటి మహాను భావులసైనా ఉదయం ఆరు ఏడూ గంటల మధ్య నిద్రలేపి వారు వాష్ రూంకి వెళ్లి వచ్చేట్లు చూడటం తన ముఖ్య విధుల్లో ని మరీ ముఖ్య విధిగా పెట్టుకుంటుంది " అని ఆ టీవీ వారు చెప్పారు .

సుఖ నిద్ర పోతున్న నా శరీరాన్నీ తట్టి లేపి - శరీరము చేయవలిసిన ముఖ్యాతీ ముఖ్యమైన కర్తవ్యమును చేయించేటందుకు అని , నా మెదడు ,, నాకీ స్వప్నం కల్పించి నన్ను వాష్ రూంకి పంపింది. చిన్న తనంలో అయితే ఏ శ్రీదేవో - జయమాలినో - జయప్రదో కలలోకి వస్తే అదే మధుర స్వప్నము . కానీ ఓ యాభై-- లేదా -- అరవై దాటినాక - ఆరోగ్యము ను కాపాడటం కోసం వచ్చే ఇటు వంటి కలలే మధుర స్వప్నాలు అవుతాయి .

మనము నిద్రలో పరుగెత్తు తున్నట్లు - ఎగ ఊపిరి వచ్చి వళ్ళంతా చెమటలు పడుతున్నట్లు స్వప్నము వచ్చి మేల్కొంటే - అది రాబోఏ గుండె పోటును గుర్తించిన మెదడు - సుఖనిద్రలో వున్నా శరీరాన్ని మేల్కొల్పటం కోసం కల్పించిన స్వప్నముగా భావించాలని - ఇదే మధుర స్వప్నాల లోకెల్లా మధుర స్వప్నము అని తలచాలని ఆ ఫారెన్ టీవీ వారు అన్నారు .

నిద్ర - ద్వారా శరీరానికి సంతోషము సౌఖ్యము సుఖము కల్పించటం అనేదే మెడకువున్న మొదటి ప్రాధాన్యత అన్న దానిలో ఎటువంటి వంపు సోంపులూ లేవు . మెదడు ఇచ్చే ఈ మొదటి ప్రాధాన్యము కారణంగానే - కారు లేదా బస్సు లేదా లారీ డ్రైవర్లు - బండి తోలుతూ నిద్రకు లోనై యాక్సిడెంట్లు చేస్తారు . కాబట్టి మన శరీరాన్ని మేలుకువలోకి తెప్పించేది అది ఎంత భయంకర స్వప్నమైనా అది మధుర స్వప్నము అనే భావించండి .

వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ - సొంత కధనం .

3. వారి పని మనిషి .. 30-03-25

సత్య మూర్తి వద్దకు అతని భార్య కన్నీటి పర్యంతము అవుతూ వచ్చి " ఈ పని మనిషి వలన మన పరువు గంగలో గలిసినదండీ " అన్నది .

ఏమైందీ? ఏమిటీ ? అని మూర్తి అనేక విధాలా బ్రతిమాలి బుజ్జగించి అడిగినాక ఆమె . " మీరు నిద్దర లేవంగానే యూరి నేషన్ కి వెళ్లటం లేదు" అని మన పని మనిషి సులోచన మన కాలనీ అంతా టముకు వేసిందండీ . చాల కాలంగా దాని కన్ను మీ మీద పడ్డా దాని నేను అనుకుంటూనే వున్నాను " అని చెప్పింది .

సత్య మూర్తికి చర్రున కాలింది ." దానిని వెంటనే పని మనిపించు . ఇవ్వాల్సిన జీతం గూడ బిగపట్టు " అని అతడు ఆర్డర్ వేసాడు . " అయినా నా యూరియేషన్ తో దానికేం పని ,మరీ బరి తెగింపు కాక పోతే నూ " అనుకుంటూ మూర్తి కాసేపు కోపాపి గంతులు వేసి - అటు తిరిగీ ఇటు తిరిగీ - తిరిగి తిరిగి తిరిగి చివరకి తన యూరియేషన్ వద్దకే వచ్చి ఆగి "మా పనిమనిషి ఉందయం ఎనిమిదింటికి వచ్చి గేట్లు తీసిన దాకా మేము నిద్దర్ల లేవం . మేము లేవగానే అది మాతో పాటే కాఫీలు త్రాగి " బాత్రూం కి వెళ్లి వచ్చేది ఉంటే వెళ్లి రండి అయ్యగారు "అంటుంది . "ఇప్పుడు అవసరం లేదులే" అని నేను అంటాను . అప్పటి నుండీ తొమ్మిదింటి వరకూ అది బాత్రూం లోనే ఉండి . బట్టలు వృతుకుతుంది . ఇహ నేను తొమ్మిది తరువాత బాత్రూం లోకి ఎంటర్ అయ్యి ఒక్క సారె అన్నీ కానించుకొని ఆఫీస్ కు వెళ్లి పోతాను . దీనిని బట్టి మా పనిమనిషి నామీద ఎదో నీలాప సృష్టించి నా మీద ప్రచారం కబుర్లు ప్రచారం పెట్టింది . దాని కొంప కూలా . మా కాఫీలు తగిన విశ్వాసం కూడా లేదు " అనుకున్నాడు

మనసులో ఎన్ని అనుకున్నా కానీ- మనసుకు ఏమని సమా ధనము చెప్పుకున్నా కానీ - సత్య మూర్తి కి డాక్టర్ దెగ్గరికి వేళ్ళ బుద్ధి అయి ఆలాగే వెళ్ళాడు .

అ యూరాలజిస్ట్ మూర్తి తో " మీరు రాత్రి వేళా సరిపడా నీళ్లు తాగుతున్నట్లు లేదు . ఉదయం బద్ధకం తోటి వాష్రూమ్ కి వెళుతున్నట్లు లేదు. ఎంతటి మహాను భావులైనా సరే - ఉదయం లేవగానే ఓ సారి అర్జెంటు గా వాష్ రూమ్ కి వెళ్లి రావాలని ప్రకృతి శాసనం ఉంది . మీరు మీ బద్ధకంతో ఆ శాసనాన్ని జయించారు . ఇప్పుడు మీ బాడీ ఆ బద్ధకాన్ని అలవాటు పడి అన్ని శాసనాలను అతిక్రమించి - మీ ఆరోగ్యాన్ని డొంకదారులు పట్టిస్తూ వున్నది . ఇట్లాగే ఉంటే , మీరు మరో ఆరు నెలలలో లో కిడ్నీ పేషేంట్ అయ్యే వారు . కానీ మించి పోయింది ఏమీ లేదు . ఇప్పటి నుండీ ఓ పధి సంవత్సరాల పాటు మీరు రెగ్యులర్ గా మందులు వాడితే మీరు మళ్ళీ మామూలు దారిలో బయట పడతారు " అన్నాడు .

అప్పుడు సత్య మూర్తి గాలికి మొక్కి " మా పని మనిషికి నా మొక్కులు ,అది అట్లా అనేక పోతే నేను ఇట్లా వచ్చే వాడను కాదు " అన్నాడు . మనసులోనే అనుకుంటున్నాను అనుకుంటూ గాలితో అన్నాడు కాబట్టి - అది డాక్టర్ గారు అది విన్నాడు .

అప్పుడు డాక్టర్ గారు ఎదో ఉత్సం పొంది " ఆగండి ఆగండీ . మీరు సప్తగిరి టవర్స్ లో వుంటారా ? మీ పని మనిషి పేరు సులోచన అనేనా ?" అని అడిగాడు .

"అవునండీ . ఆమె ఏమి చేసిందని అలాంటి లో క్లాసు దాని పేరు మీ దాక వచ్చింది ? " అని మూర్తి హేళనగా అడిగాడు .

" ఆమె ఒక నెల క్రితం నా వద్దకు వచ్చి " మా మూడేళ్ళ పిల్లవాడు రాత్రి నిద్దురలో డైపర్ తడపటం లేదని రిపోర్ట్ చేసింది . ఆపిల్లవాడు నిజంగానే ఓ జబ్బు బారిన పడ్డాడు .అందుకని పక్క తడపటం మాని వేసాడు . "నా పిల్ల వాడు డైపర్/ పక్క తడపటం లేదు" అని ఆ తల్లి రిపోర్ట్ చేయబట్టి - నేను ఆపిల్ల వాడిని పరీక్షించి వాడిని రాబోయే పెద్ద జబ్బు నుండి కాపాడాను . ఇప్పుడు అదే సులోచన మీకు మీ తల్లి పోస్టు లోకి ప్రవేశించి - అలోచించి- మిమ్మల్ని మీకు రాబోయే పెద్ద జబ్బు నుండి కాపాడింది అని చెప్పుకోవాలి . కాబట్టి మీరు " నేను నా పని మనిషికి మొక్కు తున్నాను" అని కాక "'నా తల్లి కి మొక్కుతున్నాను" ' అని సంబరంతో చెప్పుకోవాలే . ఇహ ఆమె పిల్లవాడు అయితే ఊహ తెలిసినాక అట్లే చెప్పుకుంటాడు " అన్నాడు .

ఇది వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ సొంత కథ . నేడు 30 -03 -25 ఉగాది . ఇందులో అన్ని రకాల రుచులూ వుంచాను అనుకుంటున్నాను . మీరూ సరే - అట్లాగే అనుకుంటే ఈ కధకు మీ ఉగాది పచ్చడి ని ప్రధమ బహుమతిగా ఇవ్వమని కోరుకుంటున్నాను. .

2.అంచెనాలను మించి 28-03-25

అవి విష్ణు శర్మ మరియూ నేను సంస్కృతమూ మరియూ ఇంగిలీషు చదువుతూ వున్న రోజులు . అప్పుడు ఒక రూమ్ తీసుకొని స్వయం పాకం తింటూ వున్నాము . ఒకవారం రోజుల పాటు నేను అదేపనిగా ఎదురింటి వారి ఇంటిలోకి చూస్తూ ఉండగా . విష్ణు శర్మ అది కనిపెట్టి " ఏమిట్ల చూస్తున్నావు ?" అని అడిగాడు . " ఎదురింటిలో అందాల ఆడపిల్ల వున్నది . అమె అందము ఏ కవిత్వానికీ అందకుండా వున్నది అన్నాను .

" ఏమి వున్నది ? తెల్లని లంగా ఓణీలో తెల్లని చాక్ పీసు లా వున్నదే గానీ " అని అతడన్నాను . '

"కాదు అమె అమాయకంగా వుంది .అప్సరలా వుంది . పిటా పిటలాడుతూ వున్నది .పైట చెరగును ఆలా వదిలేస్తూ వున్నది . ఏమి చూస్తూ వున్నాను అన్నది నా అంచనాలకు అందటం లేదు" అని చెప్పాను . నేను ఇట్లా చెప్పిబాగా ఆలోచించి " నీవు నాతో ఏకీభవించాలంటే" కళ్ళ డాక్టర్ ని చూడాలే అని చెప్పాను .మా " విష్ణు " గాడికి దెగ్గర ద్రుష్టి బాగానే వున్నది- కానీ దూర ద్రుష్టి అస్పష్టంగా వున్నదని అంచనా వేసి - నేను ఆ సలహా

ఇచ్చాను --- అతడి కి వచ్చిన కళ్ళ జోడు అద్దాల మందాలు నా అంచానికి మించి నావి వచ్చాయి . ఆ కళ్లజోడుతో అతడు గుడ్డి పోరగాడికి మల్లే కనపడి నందునన ఆ పిల్ల మా విష్ణు గాడి మీద అమిత జాలిపొంది అతడ్ని ప్రేమించి "నా పోరగాడు సంస్కృతం చదివాడు . చివరికి ప్రవచనాల వీడియోలు చెప్పుకొని ఐన సరే బ్రతుకుతాం " అని తండ్రికి నచ్చ చెప్పి - జాలిపై వాడిని పెండ్లాడింది .

ఈ మధ్య నే - ఆమె డైరెక్షన్ లో ఆమె ఒక వీడియో తీయంగా మా వాడు ఒక ప్రవచనం వీడియో విడుదల చేసాడు . అతడు ఒకరి మృత దేహం పక్కన కూచుని " ఈయన తన బాల్యంలోతల్లి తండ్రుల యొక్క అంచనాలకు మించి చదివాడు . అంచనాలకు మించి ఆడి పాడాడు. బంధుమిత్రుల అంచనాలకు మించిన ఉద్యోగము చేసి వారి అంచనాలకు మించి సంపాదించి -తన ఇల్లాలి అంచనాలకు మించిన ఇల్లు కట్టాడు .పిల్లలను వారి పొరుగు వారి అంచనాలకు మించి చదివించి -ప్రతి ఒక్కరి అంచనాలను తల్లకిందులు చేస్తూ వారిని అమెరికా పంపాడు. తాను వెళ్లి వచ్చాడు . మూడు సంవత్సరముల క్రితము వచ్చిన హార్ట్ అట్టాక్ నుండి బయటపడి అంచనాలకు మించిన వేగంతో కోలుకొని   ఇప్పటివరకూ జీవించాడు .ఇతడు యముని అంచనాలను మించి జీవించాడు అని చెప్పవచ్చు " అంటూ ఆ ప్రవచనం సాగింది .

" యూ గెస్ ఇట్ వుయ్ హవిట్ " అన్నట్లు మనిషికి ఉండాల్సిన సుగుణాలు అన్నీ ఉటంకించి అవి ఇతనిలో అంచనాలకు మించి ఉన్నాయని చెప్పే వాడు మావాడు . చివరికి " ఇతడు అంచనాలకు మించిన కాలము జీవించాడు - ఇతని మృతి పట్ల విచారము వలదు " అని కంక్లూజన్ కూడా చెప్పాడు . అంచనాలకు మించి అనే పదం అందరికీ కనెక్ట్ అయింది .

మనము కోమటి కొట్టుకు వెడతాము . అక్కడ కిలోకి 990 గ్రాములే వస్తుంది లే అని మనకు ఓ అంచనా ఉంటుంది . కానీ తూకం 1010 గ్రాములు చూపిస్తుంది . అప్పుడు మనకు అంచనాలకు మించి ఎదో దొరికి నట్లె ఎంతో సంతృప్తి వచ్చి అదే కొట్టుకు మరలా మరలా వెడతాము . అదేవిధంగా " ఇతడు అంచనాలకు మించిన కాలము జీవించాడు - ఇతని మృతి పట్ల విచారము వలదు " అని మా విష్ణు గాడు అన్న మాటలకు ఎంతో విలువ లభించింది . ప్రజలు అతడి ఈ ప్రసంగాన్ని వినీ వినీ మరీ విన్నారు . అంచనాలకు మించి జీవించటం అనేది ప్రజలకు భగవద్గీత శ్లోకాలకన్నా తేలికగా అర్థం ఐంది . అంచనా ఎవరు వేశారు ? అన్నది ఎవరికీ పట్టలేదు .
ఈ ప్రవచనం పాపులర్ అయ్యీ అయ్యీ - చావు పందిళ్ళలో ప్లే అయ్యే భగవత్ గీతను పక్కకి తోసేసి పడేసింది .భగవత్ గీతను అట్లా వాడుకోవద్దు అన్న ఉద్యమం కూడా ఇందుకు తోడైంది .

ప్రతి వారు ఈ ప్రవచనాన్ని వింటూ మృతుని పట్ల దుఃఖము అనేది లేకుండా కాఫీలు త్రాగుతూ కాలక్షేపం చేయ సాగారు . " విష్ణూ గారే అట్లా చెప్పారు . ఇకమాకేటి ? అన్నట్లు జనం రిలాక్స్

అయ్యారు .ఇలా మా విష్ణు గారి పాపులారిటీ పెరిగీ పెరిగీ " ప్రసంగానికి లక్ష రూకలు " చొప్పున ఆంధ్ర దేశమంతటా వసూలు చేసే స్థాయికి పెరిగి అందరి అంచనాలకు వించి సంపాదించాడు .
'
అయన నా అంచనాలకు మించి సంపాదించాడు " అని వాడి భార్య అనలేదు. భార్య యొక్క అంచనాలకు మించి సంపాదన చేయటం ఎవడికీ సాధ్యం కాదన్నది జగమెరిగిన సత్యము కాబట్టి ఆమెను తప్పు పట్టలేము .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కధ

1.పప్పుకి పచ్చడికి పాతికేళ్ళు**6-03-25**

మా అవిడ మందగమనంతో నావద్దకు వచ్చి పక్కన నిలబడి - నన్ను బులిపిస్తున్నట్లూ బుజ్జగిస్తున్నట్లూ - బ్రతి మాలుతున్నట్లు చూస్తూ "రేపు నేను మిమ్మల్ని మొదటి సారి చూసిన రోజండీ . రేపటికని ఓ పట్టు చీర కొనివ్వండి " అన్నది . పెళ్లితో సహా ఏ రోజున ఏమి జరిగిందీ మొగవాళ్ళు గుర్తుంచుకోక పోవటం వల్ల ఆడవాళ్ళూ ఇట్లాగే అడుగుతూ వుంటారు అని నేను పెళ్లి ఐన కొత్తల లనే గ్రహించాను .జాగ్రత్త పడటం నేర్చుకున్నాను .

ఇప్పుడు నేనొక డైరీ తీసి అందులోని ఎంట్రీ లు చూసుకుంటూ వచ్చాను . ఒక చోట ఏప్రిల్ ఎనిమిది - మన పెళ్లి చూపుల రోజు " అనే ఎంట్రీ వుంది . దాని ఎదురుగా " ఈ సందర్భంగా కొని ఇచ్చింది - పట్టు చీర ఫది వేల కిమ్మతు " అని కూడా రాసి వుంది . అది నేనే రాసాను . దీని తరువాత " ఈ సందర్భం పేరున మళ్ళీ వచ్చే ఫదేళ్లలోపుగా నేను ఎపుడూ ఏ పట్టు చీర ను గానీ - ఎదో ఒక చీరను అడగను " అని రాసివుంది . అది రాసింది ఆమే . అప్పట్లో నేను ఎందుకైనా మంచిదని అలోచించి ఓ సంతకం పెట్టు అంటే పెట్టింది కూడా .

ఇప్పుడు నేను విజయుని వల్లే ముఖము పెట్టి "ఈ ఎంట్రీ ని బట్టి - ఈ సందర్భములో నీకు నీ చీరకు మంజూరు లేదు "అని చెప్పి ఆమెకు ఆమె సంతకము చూపాను .

ఆమే వెర్రి వాళ్ళను చూసి - అమాయకం వారు వారు నవ్వినట్లు నవ్వి " అది మన పెళ్లి చూపుల రోజు అండీ .రేపు నేను మిమ్మల్ని మొదటి సారి చూసిన రోజు అంటే - " మీరు మీవూరునుండి తెనాలి వచ్చి అక్కడ ఆటో ఎక్కి కాలేజీకి వెళ్లే వారు . నేను మా వూరునుండి తెనాలి వచ్చి మా కాలేజీకి ఆటో ఎక్కే దాన్ని . ఆలా ఆటో ఎక్కుతున్న మిమ్మల్నినేను తొలిసారిగా చూసింది ఈ రోజేను. చూసి మీ మీద మనసు పారేసుకుని " చేసుకుంటే ఇతన్నే చేసుకోవాలి అని ఒట్టు పెట్టుకున్నాను . మీరు వచ్చి నన్ను పెళ్లి చూపులు చూసాను అనుకుంటారు గానీ - మిమల్ని పిలిపించుకొని నన్ను చూపించుకున్నాను తెలుసునా ? అన్నది .

" అలాటిది ఏదీ నాకు గుర్తు లేదు - కానీ వినటానికి మత్తుగా గమ్మత్తు గా వుంది " అన్నాను .

" అంతే లెండి .నేనంటే మీకేమీ గుర్తుండదు . అదంతా నాఖర్మ " అని అమె ముక్కు చీదింది . దానికి దడిచిన నేను ఆమెకు ఓ ఐదు వేల కిమ్మత్ చీర కొనిచ్చి పక్కా ఎంట్రీ వేసి - " ఇక ఇరవై ఏళ్ల వరకూ ఈ ఈవెంట్ మీద చీరను అడగను " అని ఆమెచే రాయించి సంతకము కూడా పెట్టించాను .

నేను ఎంతో పకడ్బందీ కల మొగుడిని అయినందున డైరీ అంతటా ఇలాంటి ఎంట్రీలు ఎన్నో పడ్డావి . ఇలాగే జరుగుతూ పోతే చీర అడగటానికి తగిన కారణం అనేది దొరకక - ఊపిరి అందక ఉక్కిరి బిక్కిరి ఐన వారి మాదిరి ఉక్కిరి బిక్కిరి ఐ నా చేతిలో పరాజయం పొందుతుందని - అంతిమ విజయం నాదే అవుతుందని నేను ఆశించాను .

ఒకనాడు అమె మంద గమనంతో నా వద్దకు వచ్చి " ఏమండీ " అన్నది . నేను నవ్వి " మనపెళ్ళి రోజు ,పెళ్లి చూపుల రోజు , లగ్గాల రోజు , పుట్టిన రోజు , అమ్మమ్మ చెప్పిన ప్రకారం పుట్టిన రోజు,
నానమ్మ చెప్పిన ప్రకారం పుట్టిన రోజు ' అనేటువంటి పేర్ల మీద అనేక ఎంట్రీలు పడ్డవి. ఇహ నీకు దేనికీ సందులేదు " అన్నాను - మీసం దువ్వి .
"అవి ఏమీ కాదండి . మీకోసమని నా అత్తా మామలను వదిలి ఈ పట్నం కి వేరు కాపురం వచ్చి - మీ కోసమని మొదటి సరిగా చేసిన పప్పుకి - పచ్చడికి రేపటితో పాతికేళ్ళు నిండుతవి . ఆ సందర్భంగా ఓ నాలుగు బంగారు గాజులు చేయించండి . ఈ మామూలు గాజులతో వున్న చేతులు నూరిన పచ్చాడులే ఎంతో కమ్మగా ఉంటే - బంగారు గాజులు వున్న చేతులు నూరిన పచ్చడులు ఎంత కమ్మగా ఉంటావో ఆలోచించండి " అన్నది .
" అదంతా నాకేమీ తెలియదు " అన్నాను . " నా ఖర్మ అంతే లెండి . నాగురించి మీకేమీ తెలియదు " అని అమె ముక్కు చీదింది . ఎట్లాగో ఎంట్రీ వేస్తాము కదా - ఈ అనవసరపు రొచ్చు మనకెందుకు ? అని నేను అనుకున్నాను .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కథ అండీ .